



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక : 345 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 19 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :345 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 19 AUGUST 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## రాష్ట్ర అభివృద్ధికి పోర్టులే కీలకం.. చేయూతనివ్వండి

### కేంద్రమంత్రికి వివరించిన మంత్రి లోకేశ్

- కేంద్ర మంత్రి సోనోవాల్ తో మంత్రి నారా లోకేశ్ భేటీ
- ఢిల్లీలో సమావేశం
- ఏపీ పోర్టుల అభివృద్ధికి సహకారంపై విజ్ఞప్తి
- మారిటైమ్, జలరవాణా ప్రాజెక్టులకు చేయూతనివ్వాలని కోరిక
- రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధి లక్ష్యంగా ప్రతిపాదనలు



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో పోర్టుల ఆధారిత అభివృద్ధికి, సముద్ర వాణిజ్యానికి పెద్దపీ ట వేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఈ దిశగా కేంద్రం మద్దతును కోరింది. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సోమవారం నాడు ఢిల్లీలో కేంద్ర షిప్పింగ్, ఓడరేవులు, జలరవాణా శాఖల మంత్రి సర్బానంద సోనోవాల్ తో సమావేశమయ్యారు. రాష్ట్రంలో కీలకమైన మారిటైమ్ ప్రాజెక్టులకు సహకారం అందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సముద్ర సంబంధిత మౌలిక సదుపాయాల కల్పనకు చేయూతనివ్వాలని లోకేశ్ కోరారు.

వివరాలు 2లో..

# వైసీపీ విష ప్రచారాన్ని తిప్పికొట్టండి

## టీడీపీ శ్రేణులకు చంద్రబాబు పిలుపు

- వైసీపీ తప్పుడు ప్రచారాలపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు
- ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడమే ప్రతిపక్షం పని అని వ్యాఖ్య
- 'సుపరిపాలనలో తొలి అడుగు' విజయవంతమైందన్న సీఎం
- కోటి 24 లక్షల కుటుంబాలను నేరుగా కలిశామని వెల్లడి
- పార్టీ కోసం పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇస్తామని హామీ
- నేతలు, కార్యకర్తలు మరింత బాధ్యతగా, క్రమశిక్షణతో మెలగాలని సూచన




పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో వైసీపీ నిత్యం విషం చిమ్ముతూ, తప్పుడు ప్రచారాలతో ప్రజలను గందరగోళపరిచే కుట్ర చేస్తోం దని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా విమర్శిం చారు. రాజధాని మునిగిపోయిందని, ప్రాజెక్టులు కొట్టుకుపోతున్నాయని అసత్యాలు ప్రచారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడమే వారి సిద్ధాంతమని ఆరోపించారు. సోమవారం నాడు పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, ఇతర ముఖ్య నేతలతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను ఎప్పటికప్పుడు సమర్థంగా తిప్పికొట్టాలని, ఈ విషయంలో మంత్రులు, పార్టీ నేతలు మరింత చొరవ చూపాలని ఆయన దిశానిర్దేశం చేశారు. "రాష్ట్రంలో ఒక నేర చరిత్ర కలిగిన పార్టీ ఉంది. వాళ్ల పని నిత్యం విషం చిమ్మడం, తప్పుడు ప్రచారం చేయడమే వారి పని. సోషల్ మీడియా, సొంత టీవీ, పత్రికల్లో, అనుబంధ మీడియాతో అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. రాజధాని కోసం పొన్నూరును ముంచారని ఒకసారి, కొండవీటి వాగు ఎత్తిపోతల పంపులు పని చేయడంలేదని మరోసారి... ప్రకాశం బ్యారేజ్ ప్రమాదంలో పడిందని ఇంకోసారి వార్తలు వేశారు. తప్పుడు ప్రచారంతో ప్రజలను గందరగోళ పరచాలి అనే సిద్ధాంతంతోనే వైసీపీ రోజూ పనిచేస్తోంది. వైసీపీ చేస్తున్న ఏ ప్రచారాన్ని పరిశీలించినా వాళ్ల కుట్ర ఏంటో అర్థం అవుతుంది. తప్పుడు ప్రచారాలను

వివరాలు 2లో..

## ఉక్రెయిన్ పై ఆగని రష్యా దాడులు... ఖార్కివ్ పై డ్రోన్ దాడి... పలువురు మృతి



- ఖార్కివ్‌లో నివాస భవనంపై రష్యా డ్రోన్ దాడి
- పసికందుతో సహా ఐదుగురి మృతి, 20 మందికి గాయాలు
- మొన్న కూడా క్షిపణి దాడి.. 8 మందికి గాయాలు

పెన్ పవర్ డెస్క్:రష్యా–ఉక్రెయిన్ యుద్ధం తీవ్ర విషాదాన్ని మిగు లుస్తోంది. ఒకవైపు శాంతి చర్చలు జరుగుతున్నా, క్షేత్రస్థాయిలో దాడులు ఆగడం లేదు. తాజాగా ఉక్రెయిన్‌లోని ఖార్కివ్ నగరంపై రష్యా జరిపిన డ్రోన్ దాడిలో ఏడాది వయసున్న పసికందుతో సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.

వివరాలు 2లో..

## స్టాలిన్‌ను మళ్లీ సీఎం కానివ్వను



- వచ్చే ఎన్నికల్లో డీఎంకేను గెలవనివ్వనన్న శశికళ
- రాష్ట్ర పరిస్థితి చూసి నిద్ర పట్టడం లేదంటూ ఆవేదన
- జయలలిత పాలన వేరు... ఇప్పటి పరిస్థితి వేరు అని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:వచ్చే ఏడాది తమిళనాడు అసెం బ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర రాజకీయాలు అప్పుడే వేడెక్కాయి.

వివరాలు 2లో..

# జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్... మద్దతిస్తారా?

- ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాలని విజ్ఞప్తి
- ఎన్డీఏ అభ్యర్థిగా బరిలో ఉన్న రాధాకృష్ణన్
- బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి నేపథ్యంలో జగన్ నిర్ణయంపై ఉత్కంఠ



పెన్ పవర్ డెస్క్:జాతీయ రాజకీయాల్లో ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి, వైసీపీ అధినేత జగన్ కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు ఫోన్ చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ

వివరాలు 2లో..

## సినీ కార్మికుల సమ్మె.. రంగంలోకి చిరంజీవి

- ప్రతి యూనిట్‌తో విడివిడిగా మాట్లాడిన చిరంజీవి
- వేతనాలు పెంచాలని కోరుతూ 15 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులు
- చిరంజీవి తమను పిలిచి మాట్లాడారన్న ఫెడరేషన్ అధ్యక్షుడు



పెన్ పవర్ డెస్క్:సినీ కార్మికుల సమ్మె వ్యవహారంలో మెగాస్టార్ చిరంజీవి జోక్యం చేసుకున్నారు. ఆయన ఫెడరేషన్ సభ్యులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ప్రతి యూనియన్‌తో విడివిడిగా మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రేపు సాయంత్రం సినీ కార్మికుల ఫెడరేషన్‌తో ఫిలిమ్ ఛాంబర్ సమావేశం కానుంది.

**చిరంజీవి మమ్మల్ని పిలిచి మాట్లాడారు**

చిరంజీవితో సమావేశం అనంతరం ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ మీడియాతో మాట్లాడుతూ, కార్మికుల వేతనాలు పెంచాలని కోరుతూ తాము 15 రోజులుగా సమ్మె చేస్తున్నామని తెలిపారు. ఈరోజు చిరంజీవి తమను పిలిచి మాట్లాడారని వెల్లడించారు. 24 విభాగాల నుంచి 72 మందితో ఆయన చర్చించారని తెలిపారు. నిర్మాతలు తాము చెప్పేది వినకుండా తమ మీదే నిందలు వేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకు వెళ్లామని

వివరాలు 2లో..

## ముంబై గణేశుడికి రూ. 474 కోట్ల బీమా..

- ముంబై జీఎస్‌బీ సేవా మండల్ గణేశుడికి రూ. 474.46 కోట్ల భారీ బీమా
- గతేడాదితో పోలిస్తే భారీగా పెరిగిన ఇన్సూరెన్స్ కవరేజీ
- విపరీతంగా పెరిగిన బంగారం, వెండి ధరలే ప్రధాన కారణం
- స్వామివారికి 66 కిలోల బంగారం, 336 కిలోల వెండి ఆభరణాలు
- సిబ్బంది, వాలంటీర్ల కోసమే రూ. 375 కోట్ల వ్యక్తిగత ప్రమాద బీమా
- భక్తులు, మండపం రక్షణకు మరో రూ. 30 కోట్ల కవరేజీ



పెన్ పవర్ డెస్క్:దేశంలోనే అత్యంత సంపన్న గణేష్ మండలిగా పేరుగాంచిన ముంబై కింగ్స్ సర్కిల్‌లోని జీఎస్‌బీ సేవా మండల్, ఈ ఏడాది గణేష్ చతుర్థి ఉత్సవాల కోసం భారీ బీమా చేయించింది. ఈ సంవత్సరం ఏకంగా రూ. 474.46 కోట్ల విలువైన బీమా పాలసీని తీసుకోవడం విశేషం. గత ఏడాది

వివరాలు 2లో..

## దమ్ముంటే అమరావతిలో పర్యటించాలి: జగన్ కు దేవినేని ఉమా సవాల్

- అమరావతి వచ్చి అభివృద్ధి చూడాలంటూ జగన్‌కు ఉమ సవాల్
- కుంభకోణాల వారి కోసం జైలు యాత్రలు మానాలని హితవు
- అమరావతి మునగలేదని నిరూపిస్తామన్న దేవినేని
- ఉచిత బస్సు పథకంపై ఈర్ష్యతోనే జగన్ విమర్శలు అని ఆరోపణ
- రాజధానిపై వైసీపీది దుష్ప్రచారం అంటూ తీవ్ర విమర్శలు



పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ కు టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవి నేని ఉమామహేశ్వరరావు సవాల్ విసిరారు. దమ్ముంటే అమరా వతిలో పర్యటించాలని, ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని స్వయంగా

వివరాలు 2లో..

## నేడు తీరాన్ని దాటనున్న వాయుగుండం... ఏపీకి వర్ష సూచన

- బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం
- ఉదయానికి వాయుగుండంగా మారే అవకాశం
- దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర మధ్య తీరం దాటే సూచన
- కోస్తాంధ్రలో పలుచోట్ల భారీ వర్షాలకు ఛాన్స్
- తీరం వెంబడి గంటకు 60 కి.మీ వేగంతో గాలులు
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లరాదని హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం మరింత బలపడి కోస్తాంధ్ర వైపు దూసుకొస్తోంది. ఇది మంగళవారం ఉదయానికి వాయుగుండంగా

వివరాలు 2లో..

## తాడిపత్రిలో హైటెన్షన్.. రోడ్డుపైనే కుర్చీ వేసుకుని కేతిరెడ్డి నిరీక్షణ

- తాడిపత్రిలో మళ్లీ భగ్గుమన్న రాజకీయ వైరం
- తాడిపత్రిలోకి వెళ్లేందుకు యత్నించిన కేతిరెడ్డిని అడ్డుకున్న పోలీసులు
- ఆరు గంటలుగా నడిరోడ్డుపై కుర్చీ వేసుకుని నిరసన
- శాంతిభద్రతల సమస్యల దృష్ట్యా అనుమతి నిరాకరణ
- కోర్టు ఆర్డర్ ఉన్నా ప్రజలు అడ్డుకుంటారన్న జేసీ ప్రభాకర్ రెడ్డి



పెన్ పవర్ డెస్క్:అనంతపురం జిల్లా తాడిపత్రిలో మరోసారి రాజకీయ వేడి రాజుకుంది. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మధ్య సవాళ్లతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తాడిపత్రిలోకి ప్రవేశించాలన్న పట్టుదలతో ఉన్న కేతిరెడ్డిని పోలీసులు అడ్డుకోవడంతో, ఆయన ఏకంగా ఆరు గంటలుగా నడిరోడ్డుపైనే కుర్చీ వేసుకుని నిరీక్షిస్తుండటం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. సోమవారం ఉదయం, పోలీసుల సూచనలను పక్కనపెట్టి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఎర్రగుంటపల్లి ఫ్లైఓవర్ వద్ద శివుడి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అదే సమయంలో, హైకోర్టు అనుమతితో తాడిపత్రికి వస్తున్న కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు నాగిరెడ్డిపల్లె వద్ద నిలిపివేశారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయని పేర్కొంటూ ఆయనకు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# యుద్ధానికి తెరపడేదెన్నడు.. ఇలా ఎన్నాళ్లు

తాడిపత్రి నియోజకవర్గం ఎప్పుడూ వార్తల్లోనే ఉంటుంది. అక్కడ ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ నిత్యం రగులుతూనే ఉంటుంది. మాజీ ఎమ్మెల్యేలు పెద్దారెడ్డి, జేసీ ప్రభాకర్ రెడ్డిల మధ్య సవాళ్ల పర్వం నిత్యం నడుస్తూనే ఉంటుంది. ఈరోజుతో మొదలయిన యుద్ధం కాదిది. కొన్ని దశాబ్దాల నుంచి జరుగుతున్న వార్ కావడంతో దీనికి తెరపడే అవకాశం లేదన్నది వాస్తవం. అధికారంలో ఉన్నవాళ్లు రెచ్చిపోవడం, ప్రతిపక్షంలో ఉన్నవాళ్ల కొంత తగ్గుతుండటం ఇక్కడ మామూలుగానే కనపడుతుంది. 2019 ఎన్నికల వరకూ జేసీ కుటుంబానిదే తాడిపత్రిలో ఆధిపత్యం నడిచేది. అయితే ఆ ఎన్నికల్లో తొలిసారి అక్కడ వైసీపీ జెండా ఎగిరింది. కేతిరెడ్డి పెద్దారెడ్డి విజయం సాధించడంతో మొదలయిన యుద్ధం నేటికీ ముగియలేదు.

**జేసీ కుటుంబం గెలవడంతో...**

మొన్నటి ఎన్నికల్లో జేసీ ప్రభాకర్ రెడ్డి కుమారుడు అస్మిత్ రెడ్డి ఎమ్మెల్యేగా తాడిపత్రిలో విజయం సాధించారు. ఇక అప్పటి నుంచి జేసీ ప్రభాకర్ రెడ్డి హవా మొదలయింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న కేతిరెడ్డి పెద్దారెడ్డి జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటిపై తన అనుచరులతో కలిసి దాడి చేయడమే కాకుండా ఫర్నీచర్ ను కూడా ధ్వంసం చేశారు. వాహనాలతో పాటు ఫర్నీచర్ ను కూడా తగులపెట్టారు. ఆ సమయంలో జేసీ ప్రభాకర్ రెడ్డి తాడిపత్రిలో లేరు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ఎక్కువ సమయం జేసీ ప్రభాకర్ రెడ్డి కుటుంబం హైదరాబాద్ లోనే ఉండేది. ఇప్పుడు తాడిపత్రిలో జేసీ కుటుంబం చేతిలోకి మళ్లీ రావడంతో ఆయన ఇక పెద్దారెడ్డిని అడుగుపెట్టనివ్వడం లేదు.

**అడ్డుకున్నప్పటికీ...**

తాడిపత్రికి వచ్చేందుకు అనేకసార్లు కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రయత్నించినా పోలీసులు శాంతి భద్రతల సమస్య పేరు చెప్పి అడ్డుకున్నారు. ఆయనను జిల్లాలోని వేరే ప్రాంతానికే పరిమితం చేశారు. అయితే పెద్దారెడ్డి మాత్రం హైకోర్టుకు వెళ్లి మరోసారి ఆదేశాలు తెచ్చుకున్నారు. పోలీసులే దగ్గరుండి పెద్దారెడ్డిని తాడిపత్రికి తీసుకెళ్లాలని, ఆయనకు భద్రతను కల్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. దీంతో నేడు తాడిపత్రికి పెద్దారెడ్డి చేరుకోనున్నారు. మరొకవైపు జేసీ ప్రభాకర్ రెడ్డి కూడా ఈరోజు తాడిపత్రిలో శివుడి విగ్రహాన్ని ఆవిష్కరించే కార్యక్రమాన్ని పెట్టారు. దీనికి పెద్దయెత్తున కార్యకర్తలు తరలి రావాలని కోరారు. దీంతో తాడిపత్రి లో టెన్షన్ నెలకొంది. పోలీసులు ఇద్దరి మధ్య నలిగిపోతున్నారు. కానీ మరోసారి పెద్దారెడ్డిని అడ్డుకోవడంతో ఆయన రాకపోవడంతో కొంత పరిస్థితులు సద్దుమణిగాయని పోలీసులు చెబుతున్నారు. మరోసారి జేసీ ప్రభాకర్ రెడ్డి దమ్ముంటే తాడిపత్రికి రా అని ఛాలెంజ్ విసిరారు.

# వైసీపీ విష ప్రచారాన్ని తిప్పికొట్టండి

- మొదటి పేజీ తరువాయి

ఎప్పటికప్పుడు ఖండించాలి... మంత్రులు, పార్టీ నేతలు ఈ విషయంలో మరింత చొరవ చూపాలి. లేకపోతే ప్రజలు ఆ తప్పుడు ప్రచారాలనే నిజం అని నమ్మే స్థాయికి తీసుకువెళతారు. మంచి గురించి మాట్లాడడమే కాదు... చెడు చేసే వారి గురించి కూడా ప్రజలను చైతన్య పరచాలి. మనపై చేసే అసత్య ప్రచారాలను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇంఛార్జ్‌లు, కార్యకర్తలు మరింత క్రమశిక్షణతో ఉండాలి" అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

ప్రభుత్వం చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం విజయవంతమైందని చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1.24 కోట్ల కుటుంబాలను నేరుగా కలిసి, ప్రభుత్వ పథకాలను వివరించామని అన్నారు. సాంకేతికతను ఉపయోగించుకుని నాయకుల పర్యటనలను పర్యవేక్షించామని... ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇంఛార్జ్‌లు ఏ గ్రామానికి ఏ సమయంలో వెళుతున్నారో యాప్ ద్వారా తెలుసుకున్నామని వెల్లడించారు. ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజల్లో పూర్తి సంతృప్తి, సానుకూలత వ్యక్తమవుతోందని, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్-6 హామీలను అమలు చేస్తుండటంతో ప్రజలు ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్నారని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో చెడు చేసే వారి గురించి కూడా ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర నేతల మాటలు, చేతలు పార్టీకి గానీ, ప్రభుత్వానికి గానీ చెడ్డపేరు తెచ్చేలా ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ మరింత బాధ్యతగా, క్రమశిక్షణతో వ్యవహరించాలని, వివాదాలకు ఏమాత్రం ఆస్కారం ఇవ్వొద్దని హెచ్చరించారు.

పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఇప్పటికే వ్యవసాయ మార్కెట్ కమిటీలు, కార్పొరేషన్లకు ఛైర్మన్‌లను నియమించామని, త్వరలోనే మిగిలిన నామినేటెడ్ పదవులను కూడా భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేసిన నేతలు, కార్యకర్తలను ఆయన అభినందించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగడం వల్లే ప్రజలు స్వచ్ఛందంగా ఓట్లు వేశారని, ఇది రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితులకు అద్దం పడుతోందని వ్యాఖ్యానించారు.

## రాష్ట్ర అభివృద్ధికి పోర్టులే కీలకం..
# చేయూతనివ్వండి

- మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా, పోర్టుల ఆధారిత అభివృద్ధి, జలరవాణా ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తే రాష్ట్ర ప్రగతి మరింత వేగవంతం అవుతుందని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన ప్రతిపాదనలను, ప్రాజెక్టుల వివరాలను ఆయన కేంద్ర మంత్రి ముందు ఉంచారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించడంలో, యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంలో పోర్టులు కీలక పాత్ర పోషిస్తాయని మంత్రి లోకేశ్ కేంద్ర మంత్రికి తెలియజేశారు.

**రాష్ట్ర విజ్ఞప్తులపై**

కేంద్ర మంత్రి సోనోవాల్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్... మద్దతిస్తారా?

- మొదటి పేజీ తరువాయి

అభ్యర్థి రాధాకృష్ణన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సహకరించాలని ఆయన జగన్‌ను కోరారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీపై జగన్ పరోక్ష విమర్శలు చేసిన నేపథ్యంలో ఈ ఫోన్ కాల్‌కు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న సమయంలో, ఎన్డీఏ తమ అభ్యర్థిగా రాధాకృష్ణన్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆయన ఎన్నికను ఏకగ్రీవం చేసే ప్రయత్నాల్లో భాగంగా బీజేపీ నాయకత్వం వివిధ పార్టీల మద్దతు కూడగడుతోంది. ఈ క్రమంలోనే రాజ్‌నాథ్ సింగ్ స్వయంగా జగన్‌తో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ప్రస్తుతం తెలుగుదేశం, జనసేన పార్టీలతో కూటమిలో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో తన రాజకీయ ప్రత్యర్థులతో కలిసి ఉన్న బీజేపీకి జగన్ మద్దతు ఇస్తారా లేదా అన్నది ఉత్కంఠగా మారింది. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జగన్ తీసుకోబోయే నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# దమ్ముంటే అమరావతిలో పర్యటించాలి: జగన్ కు దేవినేని ఉమా సవాల్

చూడాలని అన్నారు. సోమవారం నాడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దేవినేని మాట్లాడారు. కుంభకోణాలు, అక్రమాలకు పాల్పడిన వారి కోసం జైలు యాత్రలు చేయడం మానుకుని, రాజధాని పర్యటనకు రావాలని జగన్‌ను ఉద్దేశించి దేవినేని వ్యాఖ్యానించారు. రాజధానిలోని సీడ్ యాక్సెస్ రోడ్డు, సచివాలయం, విట్, ఎస్ఆర్ఎం వంటి ప్రాంతాలకు జగన్ ఎక్కడికి రమ్మంటే అక్కడికి తాము వస్తామని చెప్పారు. అమరావతి ఎక్కడా మునిగిపోలేదని నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే జగన్, అమరావతిపై విష ప్రచారం చేస్తున్నారని దేవినేని ఉమ ఆరోపించారు. జగన్ మానసిక పరిస్థితి ఏంటో ప్రజలకు అర్థమవుతోందని, అమరావతి అభివృద్ధిని సహించలేకే వైసీపీ నేతలు ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# ముంబై గణేశుడికి రూ. 474 కోట్ల బీమా..

- మొదటి పేజీ తరువాయి

ఈ మొత్తం రూ. 400 కోట్లుగా ఉండగా, ఈసారి గణనీయంగా పెరిగింది.

**బంగారం ధరలే కారణం**

ఈ బీమా కవరేజీ ఇంత పెద్ద మొత్తంలో పెరగడానికి ప్రధాన కారణం బంగారం, వెండి ఆభరణాల విలువ పెరగడమేనని నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం స్వామివారికి అలంకరించే 66 కిలోల బంగారం, 336 కిలోల వెండి ఆభరణాల విలువ అధికంగా ఉంది. గత సంవత్సరం 10 గ్రాముల బంగారం ధర రూ. 77,000 ఉండగా, ప్రస్తుతం అది రూ. 1,02,000కి చేరింది. ఈ కారణంగానే కేవలం ఆభరణాల రక్షణ కోసం తీసుకున్న 'ఆల్-రిస్క్' పాలసీ విలువ గత ఏడాది రూ. 43 కోట్ల నుంచి ఈసారి రూ. 67 కోట్లకు పెరిగింది.ల

**విభాగాల వారీగా బీమా వివరాలు**

ఈ మొత్తం రూ. 474.46 కోట్ల పాలసీలో అధికభాగం వాలంటీర్లు, పూజారులు, వంట సిబ్బంది, భద్రతా సిబ్బంది వంటి వారి వ్యక్తిగత ప్రమాద బీమా కోసమే కేటాయించారు. దీని విలువ రూ. 375 కోట్లుగా ఉంది. మండపానికి వచ్చే భక్తులు, పండల్, ఇతర నిర్మాణాల రక్షణ కోసం ప్రజా బాధ్యత (పబ్లిక్ లయబిలిటీ) కింద రూ. 30 కోట్ల కవరేజీని తీసుకున్నారు. అగ్నిప్రమాదాలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ కోసం తీసుకున్న బీమా విలువలో మార్పు లేదు. ఇది గత సంవత్సరం మాదిరిగానే రూ. 2 కోట్లుగా ఉంది. అదనంగా, ఉత్సవాలు జరిగే ప్రాంగణం కోసం మరో రూ. 43 లక్షల పాలసీని కూడా తీసుకున్నట్లు న్యూ ఇండియా అస్యూరెన్స్ సంస్థ వెల్లడించింది.

# నేడు తీరాన్ని దాటనున్న వాయుగుండం... ఏపీకి వర్ష సూచన

- మొదటి పేజీ తరువాయి

మారి దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో కోస్తాంధ్ర జిల్లాలకు భారీ వర్ష సూచన జారీ చేశారు. వాయుగుండం ప్రభావంతో తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు. పరిస్థితులు ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్నందున, మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ వేటకు వెళ్లరాదని ఆయన స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వాయుగుండం కారణంగా మంగళవారం కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో చెదురుమదురుగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని తెలిపారు. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వివరించారు. ఇప్పటికే అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం సాయంత్రం 5 గంటల సమయానికి అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో అత్యధికంగా 73 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, మన్యం జిల్లా గుళ్లసీతారామపురంలో 66 మి.మీ, శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసలో 60.2 మి.మీ, అల్లూరి జిల్లా కొత్తూరులో 59.5 మి.మీ చొప్పున వర్షం కురిసినట్లు అధికారులు తెలిపారు.

## ఉక్రెయిన్ పై ఆగని రష్యా దాడులు...
# ఖార్కివ్ పై డ్రోన్ దాడి... పలువురు మృతి

- మొదటి పేజీ తరువాయి

ఈ ఘటనతో ఉక్రెయిన్ మరోసారి ఉలిక్కిపడింది. వివరాల్లోకి వెళితే, ఈరోజు ఖార్కివ్‌లోని ఓ ఐదంతస్తుల నివాస భవనంపై రష్యా డ్రోన్‌తో దాడి చేసింది. ఈ ఘటనలో ఐదుగురు పౌరులు మరణించగా, మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. క్షతగాత్రుల్లో ఆరుగురు చిన్నారులు ఉన్నట్లు వెల్లడించారు. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు రంగంలోకి దిగి, శిథిలాల కింద చిక్కుకున్న ఓ యువకుడిని, యువతిని సురక్షితంగా బయటకు తీశాయి. ఈ దాడికి కొన్ని గంటల ముందు, అంటే నిన్న సాయంత్రం కూడా ఖార్కివ్‌పై రష్యా క్షిపణి దాడికి పాల్పడింది. ఆ ఘటనలో 13 ఏళ్ల బాలుడితో సహా ఎనిమిది మంది గాయపడ్డారని అధికారులు పేర్కొన్నారు. మరోవైపు, గత శుక్రవారం రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ జరిపిన డ్రోన్ దాడిలో ఒకరు మరణించగా, 10 మంది గాయపడినట్లు రష్యా ప్రాంతీయ గవర్నర్ అలెగ్జాండర్ ఖిన్‌స్టెయిన్ తెలిపారు. నగరంలోని రైల్వే జిల్లాలో ఉన్న ఓ భవనంపై డ్రోన్ దాడి జరగడంతో పై నాలుగు అంతస్తుల్లో మంటలు చెలరేగినట్లు సమాచారం. ఇలా ఇరు దేశాలు దాడులతో రెచ్చిపోతున్న తరుణంలోనే, ఆగస్టు 15న అమెరికాలోని అలస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య కీలక సమావేశం జరిగింది. సుమారు మూడు గంటల పాటు జరిగిన ఈ చర్చల్లో ప్రధానంగా ఉక్రెయిన్ యుద్ధంపైనే దృష్టి సారించారు. ఈ భేటీ అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. కాల్పుల విరమణ కాకుండా, ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష శాంతి ఒప్పందం ద్వారానే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. దౌత్యపరమైన చర్చలతో లక్షలాది ప్రాణాలను కాపాడవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# స్టాలిన్‌ను మళ్లీ సీఎం కానివ్వను

- మొదటి పేజీ తరువాయి

ఏఐఏడీఎంకే బహిష్కృత నాయకురాలు వీకే శశికళ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌ను ఉద్దేశించి ఆమె తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే పార్టీని గెలవనివ్వబోనని, స్టాలిన్‌కు మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వనని ఆమె శపథం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుత పాలనపై శశికళ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'అమ్మ' జయలలిత హయాంలో తమిళనాడు ఎంతో అభివృద్ధి సాధించిందని, కానీ నేటి పరిస్థితులు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయని ఆవేదన చెందారు. "ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే నాకు రాత్రిళ్లు నిద్ర కూడా సరిగా పట్టడం లేదు. మేం ప్రజలకు మంచి పాలన అందించాం. అందుకే ఇప్పటి పరిస్థితులు చూస్తే ఆ బాధ ఎలా ఉంటుందో మాకే తెలుసు. స్టాలిన్, మిమ్మల్ని మరోసారి అధికారంలోకి రానివ్వను" అని ఆమె స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా, గత ఏఐఏడీఎంకే ప్రభుత్వం తీసుకున్న ఓ నిర్ణయాన్ని కూడా శశికళ తప్పుపట్టారు. పారిశుద్ధ్య కార్మికుల వ్యవస్థను ప్రైవేటీకరించడం సరైన చర్య కాదని ఆమె విమర్శించారు. జయలలిత జీవించి ఉంటే అలాంటి నిర్ణయానికి ఎప్పటికీ అంగీకరించేవారు కాదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు అన్నీ ఆలోచించి ఓటు వేయాలని ఆమె పిలుపునిచ్చారు.

## తాడిపత్రిలో హైటెన్షన్.. రోడ్డుపైనే
# కుర్చీ వేసుకుని కేతిరెడ్డి నిరీక్షణ

- మొదటి పేజీ తరువాయి

అనుమతి నిరాకరించారు. దీంతోపాటు టీడీపీ కార్యకర్తలు కూడా ఆయనను అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసుల చర్యతో ఆగ్రహానికి గురైన పెద్దారెడ్డి, అక్కడే రోడ్డుపై కుర్చీ వేసుకుని బైఠాయించారు. తాడిపత్రిలోకి తనను అనుమతించే వరకు కదిలేది లేదని తేల్చిచెప్పారు. ఆరు గంటలకు పైగా అక్కడే ఉండిపోయిన ఆయన, భోజనం కూడా అక్కడే చేశారు. ఆయనకు మద్దతుగా వచ్చిన మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ పరిణామాలపై జేసీ ప్రభాకర్ రెడ్డి స్పందించారు. కేతిరెడ్డికి కోర్టు ఆర్డర్ ఉన్నా, ఆయన బాధితులు మాత్రం ఊరిలోకి రానివ్వరని అన్నారు. గతంలో పొట్టి రవి విషయంలోనూ కోర్టు ఆదేశాలున్నా పెద్దారెడ్డే పోలీసులను అడ్డం పెట్టుకుని అడ్డుకున్నారని జేసీ ఆరోపించారు. తాము కోర్టును గౌరవిస్తామని, కానీ ప్రజలు మాత్రం పెద్దారెడ్డిని అడ్డుకోవడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. ముందుజాగ్రత్త చర్యగా తాడిపత్రి సరిహద్దుల్లో 750 మందికి పైగా పోలీసులను మోహరించారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి రోడ్డుపైనే నిరీక్షిస్తుండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

# సినీ కార్మికుల సమ్మె.. రంగంలోకి చిరంజీవి

- మొదటి పేజీ తరువాయి

ఆయన తెలిపారు. సాధ్యం కాని, అమలు చేయలేని నిబంధనలు పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులతో పాటు నిర్మాతలు కూడా బాగుండాలని, కానీ నిర్మాతలు పెట్టిన రెండు షరతులకు తాము ఒప్పుకుంటే నష్టపోతామని అనిల్ అన్నారు. ఈ విషయాన్ని చిరంజీవి దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. 'మీకు ఏ సమస్య ఉన్నా నా దగ్గరకు రండి' అని చిరంజీవి తమకు భరోసా ఇచ్చారని ఆయన తెలిపారు. మంగళవారం జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేస్తామని, ఛాంబర్ నుంచి కూడా తమకు పిలుపు వచ్చిందని అన్నారు. చర్చలకు పిలిచారు కాబట్టి తాము ప్రస్తుతానికి నిరసన కార్యక్రమం ఆపేశామని తెలిపారు. తాము అడిగినట్లు వేతనాలు వస్తాయని భావిస్తున్నామని అన్నారు.

# వినికిడి యంత్రాన్ని పంపిణీ చేసిన కలెక్టర్..



కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, ఆగస్టు 18 : జిల్లా ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు ఏర్పాటుచేసిన పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ఎంతో మంది లబ్ధిపొందుతున్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరఘట్టం మండలం బొడ్లపాడు గ్రామానికి చెందిన రాజాన రామయ్య తనకు వినికిడి సమస్య ఉందని, కావున వినికిడి యంత్రాన్ని మంజూరు చేయాలని కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించారు. జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తక్షణమే స్పందిస్తూ వినికిడి యంత్రాన్ని పంపిణీ చేశారు. ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడమే పీజీఆర్ఎస్ లక్ష్యమని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ అధికార ప్రతినిధి రమణ, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ఫిర్యాదాలకు నాణ్యమైన శాశ్వత పరిష్కారం అందించాలి





**ఫిర్యాదుదారుల అర్జీలు స్వీకరించి ముఖా ముఖీగా మాట్లాడి**

**సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా**

**ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా అధికారులు కృషి చేయాలి**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 173 విజ్ఞప్తులు**

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 18 : ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను 24 గంటలలోపు ఓపెన్ చేసి, అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత నివ్వడంతో పాటు అధికారులు పూర్తి స్థాయి లో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధం గా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించి వారితో ముఖాము ఖీగా మాట్లాడి ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థా యిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు.జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి సిటీ ప్లానర్ ధనుంజయ రెడ్డి వినతులు స్వీక రించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమా నికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారా నికి చర్య లు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించా రు. జిల్లాస్థాయి అధికారులు తప్ప కుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాప రాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాల ని, అందువల్ల అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు, సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు ప్రజల నుంచి వివిధ సమస్య లపై మొత్తం 173 వినతులు అందాయి. వాటి లో రెవెన్యూ శాఖకు చెందినవి 66 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 10, జీవీఎంసీ సంబంధించి 50 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబం ధించి 47 వినతులు వచ్చా యి.వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు

# జల్ జీవన్ మిషన్‌లో కొనసాగుతున్న పనులు వేగవంతం చేయాలని






- వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య పనులపైన ప్రత్యేక శ్రద్ధ చూపాలని
- గొలుసు కట్టు చెరువులు కాపాడుకోవాలి.
- షేడ్ నెట్ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలి.
- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి,ఆగస్టు 18 :జిల్లాలో గొలుసుకట్టు చెరువులను కాపాడు కోవాలని , వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య పనులపైన ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించా రు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి మున్సిపల్ కమిషనర్లు , ఎంపిడి ఒలతో కలెక్టర్ విజయ కృష్ణన్ వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో గ్రామా లు, పట్టణాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్, ఉపాధి హామీ, తాగునీటి సమస్యలు, జల్ జీవన్ మిషన్‌లో కొనసాగుతున్న పనులు, మేజిక్ డ్రెయిన్లు, క్యాటిల్ షెడ్లు, షేడ్ నెట్లు, సోక్ పిట్స్, గొలుసు కట్టు చెరువులు తదితర అంశాలపై సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో పారిశుధ్య డ్రైవ్ ను నిర్వ హించాలన్నారు.కాలువల్లో పూడిక తీత, దోమల లార్వా నివారణ పిచికారీ (ఏఎల్ఓ) కార్యకలాపాలు, తుప్పల తొలగింపుతో సహా బావులు, కుళాయిలు, బోరుల వద్ద మురుగు నీరు నిల్వ ఉండకుండా వివిధ పనులు చేపట్టా లన్నారు. గొలుసు కట్టు చెరువులను కాపాడుకో వాలని కలెక్టర్ పేర్కొన్నారు. గొలుసు కట్టు చెరువులు దెబ్బతింటే నీరు వృధా అవుతుం దని, వీటి నిర్మాణాలు పటిష్టంగా, సక్రమంగా ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాల ని అన్నారు. ఇంటింటికి చెత్త సేకరణ సజావుగా జరగాలని అన్నారు. గ్రామాలలో ఆస్తి పన్నుల వసూలు పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రతి పంచాయతీలోనూ 20 సోక్ పిట్సను నిర్మించాలని ,తద్వారా నీటి నిల్వలు వృద్ధి చెందుతాయని అన్నారు. షెడ్ నెట్ వ్యవసా యంపై రైతులకు అవగాహన కల్పించి వారి వృద్ధికి తోడ్పడాలని పీడీ డీఆర్డీఏ అధికారులను ఆదేశించారు. పశువుల షెడ్లు నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. క్రాప్ మిత్రాలకు జీతాలు త్వరత గతిన చెల్లించా లని పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్‌లో కొనసా గుతున్న పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో డిఆర్‌డిఎ పిడి శచీదేవి, జిల్లా పంచాయతీ అధికారి సందీప్ , జి.ఎస్.డబ్ల్యూ. ఎస్ అధికారి మంజులావాణి, డ్వామా పిడి పూర్ణిమాదేవి, ఈవోపీఆర్డి నాగలక్ష్మి, హార్టికల్చర్ అధికారి ఎంఏ రహీం తదితర అధికారులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల కోత - సౌకర్యాలు నిలిపివేత:

- విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు అన్న నినాదంతో 32 మంది ప్రాణాలు బలిదానం కాగా
- ఎన్నికల్లో విశాఖ ఉక్కు పరిరక్షణకు చంద్రబాబు ఇచ్చిన హామీలు నీటిమూటలు
- కూటమి పాలనలో వేగంగా ప్రయివేటీకరణ పనులు అయినా స్పందించని ప్రభుత్వం.
- ఉద్యోగులు, ప్రజలను నిలువునా మోసం చేసిన కూటమి పార్టీలు..
- సీఎం చంద్రబాబు, డీసీఎం పవన్ కళ్యాణ్ లను నిలదీసిన అమర్నాథ్
- విశాఖ ఉక్కులో 32 విభాగాల ఈఓఐను తక్షణమే రద్దు చేయాలి.
- తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి..
- మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ డిమాండ్

స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 18 :

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలో కొనసాగే విధంగా ఏ కార్మికుడికీ ఇబ్బంది లేకుం డా చూసుకుంటాం, కేంద్రప్రభుత్వ సహకారంతో ప్రయివేటీకరణ కాకుండా ఆపుచేస్తామని ఎన్నిక ల్లో హామీ ఇచ్చిన కూటమి పార్టీలు ఇప్పుడు ప్రజలు, కార్మికులను నిలువునా మోసం చేశా యని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. విశాఖపట్నం వైయ స్సార్సీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.ఉక్కు కర్మాగారం ప్రయివేటీకర ణకు వ్యతిరేకంగా కేంద్రానికి హుకుం జారీ చేసే అవకాశం ఉన్న చంద్రబాబు ఆ ఊసెత్తకపోవడం పై ఆయన మండిపడ్డారు. గతంలో వైయస్సార్సీ పీ ప్రభుత్వ హయాంలో ఉక్కు పరిరక్షణ సమితి చేస్తున్న అన్ని ఆందోళనలకు మద్ధతిస్తే. కూటమి ప్రభుత్వం వారి ఉద్యమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడాన్ని ఆక్షేపించారు. 32 విభాగాల ప్రయివే కరణ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోకపో తే రాజకీయ పార్టీలు, సంఘాలతో కలిసి అందో ళన చేస్తామని అమర్నాథ్ తేల్చి చెప్పారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.ఉక్కు ఉద్యోగు లను మోసం చేసిన కూటమి ప్రభుత్వం:విశాఖ ఉక్కు పరిరక్షణకు టీడీపీ సహా కూటమి పార్టీలు ఎన్నికల్లో హామీలిచ్చాయి. దీంతో కూటమి దాదాపు 5 లక్షల ఓట్ల మెజార్టీతో విశాఖ పార్లమెంటుతో పాటు మిగిలిన స్థానాలను కూడా గెల్చుకుంది. తీరా అధికారం చేపట్టి 14 నెలలు పూర్తైనా కూటమి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ విషయంలో ఉద్యోగులకు పూర్తి అన్యాయం చేసింది. ఒకవైపు స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ దిశగా రోజు, రోజుకూ అడుగులు పడుతున్నా యి. ఇందులో భాగంగా విశాఖ స్టీల్ లో దాదాపు 45-50 విభాగాలుంటే ఇందులో సుమారు 32 విభాగాల ప్రయివేటీకరణ దిశగా అడుగులు వేస్తున్నారు.ఆగస్టు 16 తేదీనాడు ప్రయివేటీకర ణలో భాగంగా ఆయా విభాగల నిర్వహణకు ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ కోరుతూ నోటీసులు జారీ చేశారు. ఒకవైపు కార్మికులను బెదిరిస్తూ, భయపెడుతున్నారు. వాస్తవానికి 2021 జనవ రిలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ప్రయివేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా అప్పుడు మా ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రధాని సమక్షంలోనే పెట్టుబడుల ఉపసంహరణ కు వ్యతిరేకంగా మాట్లాడారు.మరోవైపు ప్రయివే టీకరణకు వ్యతిరేకంగా ఉన్న పోరాట కమిటీ ఏ నిర్ణయం తీసుకున్నా అప్పటి మా ప్రభుత్వం పూర్తి మద్దతునిచ్చింది.వారితో పాటు పోరాటం లో పాల్గొంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికా రంలో ఉన్నంత వరకు శాంతి భద్రతల పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటూ వారి పోరాటానికి మద్ధతునిచ్చాం. 2024లో జరిగిన ఎన్నికల్లో కూడా ప్రజలనుద్దేశించి మా ట్లాడుతూ.కూటమి ప్రభుత్వానికి ఓటేయకండి, అలా చేస్తే ప్రయివేటీకరణకు ఓటు వేసినట్లేనని జగన్మోహన్ రెడ్డి స్పష్టంగా చెప్పారు. అయినా ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఓటేశారు. ప్రస్తు తం కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ భారతీయ జనతాపార్టీ, తెలుగుదేశం పార్టీలు కలిసి ఉమ్మడి ప్రభుత్వాన్ని నడుపుతున్నాయి. కేంద్ర ప్రభుత్వాన్ని టీడీపీ పూర్తి సహకారం అందిస్తోం ది. ఈ పరిస్థితుల్లో మీరు విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ చేయడానికి వీల్లేదని హుకుం జారీ చేసే అవకాశం చంద్రబాబునాయుడుకి ఉన్నా కూడా ఆ పనిచేయడం లేదు. మరోవైపు కేంద్రం చర్యలు చూస్తుంటే ఎట్టిపరిస్థితుల్లోనూ విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ చేయాల్సిందే అన్నట్టు కనిపిస్తున్నాయి. విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు అన్న నినాదంతో 32 మంది ప్రాణాలు బలిదానం కాగా. ఆంధ్రప్రదేశ్ ప్రజలు స్టీల్ ప్లాంట్ సాధించుకుంటే... ఇవాళ కూటమి హాయాంలో 32 విభాగాలను ప్రయివేటు పరం చేస్తున్నారు. గత 14 మాసాలుగా ప్లాంట్ ను నిర్వీర్యం చేయడంతో పాటు కార్మికులను తొలిగించుకుంటూ వచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 4,200 మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించి.. వారిని కుటంబాలతో సహా రోడ్డున పడేశారు. దీనికి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు సమాధానం చెప్పాలి. వీఆర్ ఎస్ కింద ఇప్పటివరకు 1150 మంది ఉద్యోగులను తొలగించగా... తాజాగా మరలా నోటీసులు ఇచ్చి మరో 1000 మందిని వీఆర్ఎస్ ఇచ్చి తొలగించాలని చూస్తున్నారు. డిసెంబరులో మెగా వీఆర్ఎస్ పేరుతో వీలైనంత ఎక్కువ మందిని తొలగించడానికి ప్లాన్ చేస్తున్నారన్న సమాచారం ఉంది. మూడున్నర నెలలుగా జీతాలు పెండింగ్ లో ఉన్నాయి. పిల్లల చదువులు, రుణాలు చెల్లించలేక ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. లీవ్ ఎన్ క్యాష్ మెంట్, ఇంటెన్సివ్ లు, ఎల్ టీసీ, ఎల్ ఎల్ టీసీలు తొలగించారు. ప్లాంట్ క్వార్టర్స్ లో ఉండే సిబ్బందికి గతంలో సబ్సిడీ మీద రూ.1 యూనిట్ సరఫరా చేస్తే.. నేడు యూనిట్ ఖరీదు రూ.9కి పెంచారు. అంటే స్టీల్ ప్లాంట్ క్వార్టర్స్ లో ఎవరూ ఉండకూడదన్న లక్ష్యంతోనే ఉద్దేశపూర్వకంగానే చేశారు. సీఎస్ ఆర్ ఫండ్స్ తో పెదగంట్యాడలో నిర్వహించే విమల్ విద్యాలాయాన్ని మూసివేశారు. ఆసుపత్రు సౌకర్యాలు తగ్గించారు. గతంలో ఏదైనా ఆరోగ్యపరమైన ఇబ్బందులు వస్తే.... ప్రతిరూపాయి ఖర్చు స్టీల్ ప్లాంట్ భరించే స్థితి నుంచి.. నేడు ఎవరికైనా ఆరోగ్య సమస్య వస్తే... రకరకాల ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారు. ఖర్చంతా ఉద్యోగులే భరించాల్సి వస్తోంది. కొత్త ఉద్యోగులను నియమించి ఏళ్లు గడుస్తోంది. ఏడాదిలోనే దాదాపు 8-9 వేల మంది అన్నిర కాల స్టీల్ ప్లాంట్ ఉద్యోగులను తొలగించడంతో వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయి. రూ.11,400 కోట్లు ప్యాకేజీ ప్రకటిస్తే అందులో రూ.7వేల కోట్లు ఇచ్చారు. దీనిలో రూ.500 కోట్లు వీఆర్ ఎస్ తీసుకున్న ఉద్యోగుల ప్యాకేజీ కోసం వాడగా...మిగిలిన డబ్బు బ్యాంకులకు చెల్లిస్తున్నారు. సుమారు రూ.26వేల కోట్లకు రూ.1 వడ్డీ చొప్పున చెల్లిస్తున్నారు. ఉక్కు పోరాట కమిటీకి అండగా వైయస్సార్సీపీ: జగ న్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అప్పును ఈక్విటీగా మార్చమని కేంద్రానికి లేఖ రాశారు. అప్పుడు ప్రభుత్వం సహకరించాల్సిన పని లేకుండా.. స్టీల్ ప్లాంట్ తనంతట తానే బయటపడుతుందని చెప్పారు. వైయస్సార్సీపీ హాయంలో స్టీల్ ప్లాంట్ కోసం పోరాటం చేస్తున్న కార్మికులను ఏ రకంగానూ ఇబ్బంది పెట్టలేదు. కేసులు నమోదుచేయలేదు. ఉద్యోగుల తొలగింపు లేదు, హెచ్ ఆర్ ఏ, ఇన్సెంటివ్ ల నిలిపివేత కూడా లేదు. కేవలం కూటమి ప్రభుత్వం చేతకాని తనం వల్లే ఈ 14 నెలల్లో ఉద్యోగులను తొలగిస్తున్నారు. ప్రయివేటీకరణ ప్రక్రియపై ఉద్యోగులు మాట్లాడ్డానికే భయపడు తున్నారు. గతంలో స్టీల్ ప్లాంట్ కోసం యాక్టివ్ గా ఉద్యమం చేసిన 1590 మందిని రెడ్ మార్క్ చేసి ఉంటారు. భవిష్యత్తులో ఉద్యమం చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఉక్కు ప్రయివేటీకరణను నిరసిస్తూ.. స్టీల్ ప్లాంట్ ఎదురుగా 1300 రోజులగా ఉద్యోగులు ఆందోళనకు వేదికగా నిలిచిన టెంట్ ను కూడా ఎత్తేయించారు. ఆందోళనకు చేయడానికి వీల్లేదని హెచ్చరిస్తూ అక్కడే పోలీస్ పోస్టు ఏర్పాటు చేశారు. కానీ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీక రణకు వ్యతిరేకంగా చిత్తశుద్ధి ఉంది కాబట్టే వైఎస్సార్స్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అలాంది దుశ్చర్యలకు పాల్పడలేదు. మా ప్రభుత్వం అంగీకరించకపోవడం వల్లే స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఇంత వరకు జరగలేదని... 2024 ఎన్నికల ప్రచారంలో జగన్మోహన్ రెడ్డి చాలా స్పష్టంగా చెప్పారు.అందుకే అంతవరకు ఎవరినీ తొలగించలేదు. కానీ కూటిమి ప్రభు త్వం వచ్చిన తర్వాతే ప్రయివేటీకరణ దిశగా ఉద్యోగుల తొలగింపు, వారిని బెదిరించడం చూస్తున్నాం. అక్కడితో ఆగకుండా మీకు ఓట్లేసిన పాపానికి మీ నాయకులు ఉద్యోగులు ఘోస్ట్ ఎంప్లాయిస్ అని , ఎవరూ పనిచేయరని నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఇది చాలా దుర్మార్గం. స్టీల్ ప్లాంట్ 32 విభాగాల ప్రయివేటీక రణకు ఎక్స్ ప్రెసన్ ఆఫ్ ఇంట్రెస్ట్ ఆహ్వానించడం పై ఎవరు సమాధానం చెప్తారు స్టీల్ ప్లాంట్ లో 32 విభాగాల ప్రయివేటీకరణ దిశగా తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. తెలిగించిన కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే ఉద్యోగాల్లోకి తీసుకోవాలి. ఉద్యోగుల జీతాలు బకాయిలు వెంటనే చెల్లించడంతో పాటు కాంట్రాక్ట్, పర్మినెంట్ ఉద్యోగుల హక్కులను కాపాడాలి. తమ కష్టాన్ని చెప్పుకోవడంతో పాటు ప్రభుత్వాన్ని నిలదీస్తూ రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాలరాయడం దుర్మార్గం. స్టీల్ ప్లాంట్ విషయంలో చంద్రబాబు అబద్దాలు, 2021లో చంద్రబాబు ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు స్టీల్ ప్లాంట్ కోసం నిమిషంలో రాజీనామా చేస్తామని చెప్పారు. సీఎం చంద్రబాబు ఎన్నిసార్లు



రాజీనామా చేశారు. వారం రోజుల గడువిస్తున్నా.. స్పందిం చకపోతే ఉద్యమం తప్పదని నాడు ప్రకటించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇప్పుడేం చేస్తున్నారు. ఎన్నికలముందు కేవలం అధికారం కోసం ఇంతమంది ప్రజలను మీరు వంచించారు.

స్టీల్ ప్లాంట్ వల్లే విశాఖకు ఉక్కునగరం అని పేరు వచ్చింది. సముద్రతీరం వెంబడి ఉన్న అత్యుత్తమ ప్లాంట్ ఇది. కేంద్రం అవకాశాలు కల్పించి.. చేయూత నిస్తే ప్రపంచంలోనే అన్నిం టికంటే ఉన్నతమైనది విశాఖ స్టీల్ నిలబడేది. ఎందుకు అలా చేయడం లేదు ? నక్కపల్లి వద్ద వస్తున్న మిట్టల్ స్టీల్ ప్లాంట్ కోసం విశాఖ ఉక్కును మూసివేస్తామని కూటమి ప్రభుత్వాలు ఒప్పందాలు చేసుకున్నాయా? ఎందుకంటే తాను అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ ప్రభుత్వ రంగం సంస్థలను మూసివేయడం చంద్రబాబుకు న్న అలవాటు. గతంలో ఆయన సీఎంగా ఉండగా చక్కెర సహా వివిధ రకాల 64 కంపెనీలను ఉమ్మడి రాష్ట్రంలో మూసివేసిన ఘనత చంద్రబాబుదే. ప్రభుత్వ రంగ సంస్థలను ఎలాగైనా నిర్వీర్యం చేసి... అందులో పనిచేసే ఉద్యోగులును రోడ్డుకీడ్చి.. తనకు కావాల్సిన వారికి కట్టబెట్టుకునే ప్రయత్నమే కనిపిస్తోంద తప్ప... ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్న తపన ఎక్కడా కనిపించడం లేదు. ఉక్కు పరిరక్షణకు వైయస్సారీసీపీ ఆందోళన:

వైయస్సార్సీపీతో కలిపివచ్చే అన్ని రాజకీయ పార్టీలను, అన్ని కార్మికసంఘాలను కలుపుకుని మా పార్టీ అధ్యక్షుడు ఆదేశాల మేరకు అందరి తో కలిసి కూర్చుని కార్యాచరణను రూపొంది స్తాం. త్వరలోనే దీన్ని ప్రకటిస్తామని అమర్నాథ్ స్పష్టం చేశారు. తక్షణమే 32 విభాగాలు ప్రయివే టీకరణ దిశగా తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవడంతోపాటు ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు చెల్లింపు, ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు, వారికి కల్పించాల్సిన సౌకర్యాల పునరుద్ధరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ పత్రికా సమావేశం లో పార్టీ కార్యాలయం ఇన్ చార్జ్ రవి రెడ్డి , జిల్లా ట్రేడ్ యూనియన్ విభాగం అధ్యక్షులు అనిల్ పాల్గొన్నారు .

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండండి



**జీకే వీధి ఎస్ఐ కె.అప్పలసూరి**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 18:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక పోలీస్ శాఖ హెచ్చరిస్తోంది. వర్షాల కారణంగా వాగులు పొంగే అవకాశం ఉన్నందున, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వాగులు, నీటి ప్రవాహాలు దాటవద్దని జీకే వీధి ఎస్ఐ కె.అప్పలసూరి విజ్ఞప్తి చేశారు.వర్షాలకు మట్టితో నిర్మించిన పాడుబడిన మిద్దె ఇళ్లలో నివసించే వారు వెంటనే సురక్షితమైన ప్రాంతాలకు తరలిపోవాలని కోరుతున్నారు.ఇది వారి ప్రాణాలకు ప్రమాదం కలిగించే అవకాశం ఉన్నందున జాగ్రత్త వహించాలని సూచించారు. అలాగే వర్షాల కారణంగా రోడ్లపై చెట్లు పడిన, లేదా కరెంటు స్తంభాలపై చెట్లు పడిన ఘటనలు ఎక్కడైనా చోటు చేసుకున్నచో, స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెంటనే సమాచారం అందించాల్సిందిగా ప్రజలను కోరారు. వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎస్సై అప్పలసూరి ప్రకటన విడుదల చేశారు.

## జీకే వీధి మండలంలో భారీ వర్షాలపై ప్రజలకు తహసీల్దార్ హెచ్చరిక

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు18:**అల్లూరి సీతారామరాజు జిల్లాలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జీకే వీధి మండల పరిధిలోని గ్రామాలలో రాబోయే మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని జీకే వీధి తహసిల్దార్ హెచ్.అన్నాజీ రావు ఒక ప్రకటనలో తెలిపారు.అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నేపథ్యంలో మండల తహసీల్దార్ హెచ్.అన్నాజీ రావు ఒక ప్రకటనలో ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. వర్షాల కారణంగా గెడ్డలు, వాగులు పొంగి పొర్లే అవకాశం ఉండటంతో ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని దాటేందుకు సాహసం చేయరాదని హెచ్చరించారు. గ్రామాలలో ఎక్కడైనా వర్షం కారణంగా చెట్లు రోడ్డుపై విరిగిపడటం, విద్యుత్ స్తంభాలపై చెట్లు పడటం, కొండచరియలు విరగడం వంటి ఘటనలు జరిగితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా తహసీల్దార్ కార్యాలయానికి తక్షణమే తెలియజేయాలని, గ్రామస్థాయి అధికారులతో సంప్రదింపులు జరుపుతూ స్థానిక పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమీక్ష జరుగుతోందని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గతంలో ఎదురైన అనుభవాలను గుర్తు చేసుకుంటూ ఈసారి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, అవసరమైన సహాయాన్ని ప్రజలకు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తహసీల్దార్ వెల్లడించారు.




## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులను అప్రమత్తం చేసిన ఎంపీడీవో



- వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 18:** బంగాళఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు గాను జిల్లా కలెక్టర్,జెసి ఆదేశాల మేరకు గూడెం కొత్త వీధి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అధికారులను అప్రమత్తం చేశారు. పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది పంచాయతీ కేంద్రాలలో ఉంటూ భారీ వర్షాల దృష్ట్యా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాలని తెలిపారు. గ్రామాలలో వర్షాల వల్ల ఏర్పడిన నష్టాన్ని అనగా రోడ్లు, వంతెనలు కొట్టుకుపోవడం, పొలాలు మునిగిపోవడం, గృహాలు కూలటం వంటి వాటిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారాన్ని చేరవేయాలని ప్రజలకు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని ఎంపీడీవో ఆదేశించారు.



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 18**:గత రెండు రోజులుగా అల్పపీడనం ప్రభావంతో గిరిజన ప్రాంతాల్లో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల పేసా అధ్యక్షులు కొర్ర బలరాం తెలిపారు. సోమవారం మండల పేసా ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబుతో కలిసి ఒక ప్రకటన విడుదల చేశారు. వాతావరణ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, వచ్చే రెండు రోజులు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. వర్షాల ప్రభావంతో వాగులు పొంగిపొర్లి, కొన్ని బ్రిడ్జులు మరియు కల్వర్టులు కొట్టుకుపోయాయని, దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఆయన పేర్కొన్నారు.అత్యవసర ప్రయాణాలు తప్ప మరెక్కడికీ వెళ్లకుండా ఉండాలని, వెళ్లాల్సిన పరిస్థితుల్లో అన్ని జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులను సంప్రదించాలన్నారు. అలాగే అంటువ్యాధులు ప్రబలకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. తుఫాన్ కారణంగా అత్యవసర పరిస్థితిలో ప్రజలను ఆదుకోవడానికి పేసా సభ్యులు సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## భారీ వర్షాలు కొనసాగుతున్నాయి - ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:

**జనసేన పార్టీ నాయకులు గొర్లె వీర వెంకట్**



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్ , ఆగస్టు 18:** గత రెండు రోజులుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోయింది. రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది.వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం, రాబోయే 24 గంటల్లో కూడా కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ తెలిపారు.ముఖ్యంగా, విద్యుత్ తీగలు తెగిన ప్రాంతాలు, నీటిమట్టం పెరిగిన వంతెనలు, చెరువులు, వాగులు దరిదాపులలోకి వెళ్లవద్దని హెచ్చరికచేశారు. అత్యవసరమైతేనే తప్ప ఇంటి నుండి బయటకు రావద్దని, ముఖ్యంగా వృద్ధులు చిన్నారులు గర్భిణీలు తగిన జాగ్రత్తగా పాటించాలని సూచించారు. కాలువలు పొంగిపొర్లుతూ ఉండటంతో వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని తెలిపారు. అంటువ్యాధులు ప్రబలకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు, ఉద్యోగులకు ప్రయాణంలో జాగ్రత్తలు అవసరమని అన్నారు.ప్రజలంతా అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## మొండెంఖల్ కేంద్రంగా నూతన మండలం ఏర్పాటు చేయాలి ...

- ట్రైబల్ రైట్స్ ఫోరం (టీ.ఆర్.ఎఫ్)
- జిల్లా అధ్యక్షులు ఇంటికుప్పల రామకృష్ణారావు

**కురుపాం, పెన్ పవర్, ఆగస్టు -18:** రాష్ట్ర ప్రభుత్వం నూతన జిల్లాలు, మండలాల ఏర్పాటు సరిహద్దులు మార్చడం కొరకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలం తూర్పు ముఠా ప్రాంతానికి చెందిన ఆదివాసులు మండల కేంద్రానికి రావాలంటే సుమారుగా 50 నుంచి 60 కిలోమీటర్లు దూరం ప్రయాణం చేయవలసి ఉంటుంది. తూర్పు ముఠా ప్రాంతంలో 11 గ్రామపంచాయతీలకు

కేంద్రమైన మొండెంఖల్లు కేంద్రంగా నూతన నూతన మండలం ఏర్పాటు చేస్తారని కోరుచు జిల్లా కలెక్టర్ గారికి సోమవారం గ్రీవెన్స్ లో వినతిపత్రం అందజేశారు.

గతంలో మెండెంఖల్లు గ్రామం తాలూక గా ఉండేదని,

ఈ ప్రాంతంలో ఎక్కువగా పి.వి. టి.జి ఆదివాసులు ఎక్కువగా నివాసం ఉంటున్నారని

నూతన మండలం ఏర్పాటు చేసినట్లయితే పరిపాలన పరంగా



అందరికీ అందుబాటులో ఉంటుందని తెలియజేసారు.

ఈ ప్రాంతాల్లో 11 గ్రామపంచాయతీలు సుమారు 15 వేల పైగా జనాభా కలిగి ఉన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రోబ్బా లోవరాజు,

ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అసిస్టెంట్ సెక్రెటరీ దుక్క సీతారం,గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పల్లా సురేష్,గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు ఆరిక చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.

## మృతి చెందిన కార్మికుల కుటుంబంలో ఉద్యోగం ఇవ్వాలి..




**ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు డిమాండ్**

**మృతుల ఫోటోల తో కలక్టరేట్ వద్ద ధర్నా ..**



**కురుపాం/ పార్వతీపురం, పెన్ పవర్, ఆగస్టు-18,** మున్సిపల్ ఆప్కాస్ విధానంలో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తూ అకస్మాత్తుగా మృతి చెందిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నాడు సిఐటియు ఆధ్వర్యంలో కలక్టర్ కార్యాలయం వద్ద మృతి చెందిన కార్మికుల ఫోటోలతో వారి కుటుంబ సభ్యులు యూనియన్, సిఐటియు నాయకులు ధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా కలక్టర్ శ్యాం ప్రసాదుకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వై.నాయుడు మాట్లాడుతూ ఈ సమస్య రెండు సంవత్సరాలుగా ఉందని, ఇప్పటికే ఈ జీఓ 25 ప్రకారంగా రాష్ట్ర వ్యాప్త అన్నీ మున్సిపాలిటీలలో కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించారని, అందులో భాగంగా మన మన్యం జిల్లాలో కూడా పాలకొండ, సాలూరు ప్రాంతాలలో ఉద్యోగ కల్పన జరిగిందని, కానీ పార్వతీపురం మున్సిపాలిటీలో జీవో అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు. ఇది కేవలం కుట్రలలో భాగంగా భావించాల్సి వస్తుందని విమర్శించారు. జీవో నెంబర్ 25 ను పటిష్టంగా అమలు చేసి కార్మికుల కుటుంబాలకు ఉద్యోగం ఇవ్వాలని, రాత్రి వేళల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు ఎలాంటి రక్షణ లేదని రాత్రి వేళల్లో కాకుండా పగలు విధులు నిర్వహించే విధంగా మార్పు చేయాలని, యోగాంధ్ర కార్యక్రమంలో పనిచేసిన కార్మికులకు టిఏ, డిఏలు ఇవ్వాలని, మున్సిపల్ వాహనాలు నడుపుతున్న సీనియర్ వర్కర్లను డ్రైవర్లుగా గుర్తించాలని, మున్సిపల్ వర్కర్లకు అధికారులు వేధింపులు లేకుండా చూడాలని, ఈ సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తు పోరాటాలకు కార్యక్రమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, జిల్లా కార్యదర్శి బి.వి.రమణ, పట్టణ కార్యదర్శి బి.సూరిబాబు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్ సింహాచలం, ఎన్.శంకర్రావు, బి.బాలు, టి.భానుప్రసాద్, కె.రాంబాబు, ఎస్.వినయ్ కుమార్, జె.లక్ష్మి, ఎం.మహేంద్ర, బి.నాగమణి మరియు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే వారికి అధిష్టానం మంచి గుర్తింపునిస్తుందని





- బాబు షూరిటీ మోసం గ్యారంటీ" క్షేత్రస్థాయిలో జరగాలి
- ప్రతి గడపకు వెళ్ళి ప్రజలను చైతన్య పరచాలి
- 31వ తేదీలోగా వార్డు, బూతు స్థాయి కమిటీలు పూర్తి కావాలి
- దక్షిణ సమన్వయ కమిటీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 18 :**మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సీపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ దక్షిణ వైసీపీ రథసార దులతోసమన్వయ కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఆసీలమెట్ట కార్యాలయంలో సోమవారం ఉదయం కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలతో సమావేశం నిర్వహించారు. "బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం" పై పలు సూచనలు ప్రణాళికలు చేశారు. క్షేత్రస్థాయిలో ఈ కార్యక్ర మాన్ని తీసుకువెళ్లాలని, ప్రతి గడపను టచ్ చేసి ప్రజలను చైతన్య పరచాలన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఫెయిల్యూర్ పాలన, బాబు చేస్తున్న మోసాలను ఎండగట్టాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న పేద ప్రజలు సంతోషంగా ఉండాలంటే మళ్లీ జగనన్న ప్రభుత్వం రావాల న్నారు. దానికోసం వైఎస్ఆర్సీపి కుటుంబ సభ్యులందరూ కష్టపడాలని సూచించారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే వారికి అధిష్టానం మంచి గుర్తింపునిస్తుందని తెలిపారు. వార్డు స్థాయి, బూతు స్థాయిలలో కమిటీని వేసి ఈ నెల 31వ తేదీ లోపు దక్షిణ కార్యాలయంలో సమర్పించాలనీ సూచించారు. వాటిని అధిష్టా నంకి పంపిస్తామని తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజలను మభ్యపెడుతూ రాష్ట్రాన్ని అంధకారంలో నెట్టుతున్న చంద్రబా బు నారా లోకేష్ పవన్ కళ్యాణ్ విధివిధానాల ను తిప్పి కొట్టాలన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు దక్షిణ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జి.కె.వీధి మండలంలో భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

**సంకాడ జనసేన పార్టీ అధ్యక్షులు ఊలం ఈశ్వర్ రావు**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్ట్ 18:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 18 మరియు 19 తేదీలలో అల్లూరి సీతారామరాజు జిల్లా, జి.కె.వీధి మండలంలో మోస్తారు నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని సంకాడ పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు ఊలం ఈశ్వరరావు హెచ్చరించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, వర్షపు వేళలు ఇంటి లోపలే ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని ఆయన సూచించారు.చేపల వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాల సమయంలో విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ వైర్లు తాకరాదని ప్రజలకు సూచించారు. అలాగే చెట్ల క్రింద మరియు పాడైన భవనాల్లో ఉండకూడదని స్పష్టం చేశారు. వర్షాల వల్ల పొంగి ప్రవహించే వాగులు, వంకలలో దాటి వెళ్లే ప్రయత్నాలు చేయవద్దని హెచ్చరించారు.ఎటువంటి ప్రమాదం జరిగినా వెంటనే ప్రభుత్వ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజలంతా సురక్షిత ప్రాంతాల్లో ఉండి స్వీయ రక్షణ కోసం తగిన జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.



# ఎన్టీఆర్ మినీ స్టేడియంలో అరకొర సౌకర్యాలతో బాక్సింగ్ శిక్షణ





**నర్సీపట్నం, పెన్ పవర్ (ఆగస్టు 18) :**నర్సీపట్నం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నడుస్తున్న బాక్సింగ్ శిక్షణా కేంద్రం అరకొర సౌకర్యాలతో నెట్టుకొస్తోంది. గత ఎనిమిది సంవత్సరాలుగా ఇక్కడ బాక్సింగ్ శిక్షణ కొనసాగుతున్నప్పటికీ, క్రీడాకారులకు అవసరమైన స్థిరమైన హాలు, బాక్సింగ్ రింగ్, భద్రతా సౌకర్యాలు వంటి మౌలిక వసతులు అందుబాటులో లేవని క్రీడాకారులు వాపోతున్నారు.

ఈ సెంటర్లో శిక్షణ పొందిన పలువురు బాక్సర్లు ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించారు. అంతేకాకుండా, కొందరు స్పోర్ట్స్ కోటా ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు కూడా పొందారు. అయినప్పటికీ, సమగ్ర సదుపాయాల లోపం వల్ల క్రీడాకారుల ప్రతిభకు సరైన దిక్కు దొరకడం లేదని కోచ్‌లు అభిప్రాయపడుతున్నారు.

స్టేడియంలో వర్షం పడితే శిక్షణ పూర్తిగా అస్తవ్యస్తం అవుతోంది. బహిరంగ ప్రదేశంలో సాధన చేయడం వల్ల క్రీడాకారులు, ముఖ్యంగా అమ్మాయిలు, బయటి వ్యక్తుల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న మరెందరో యువకులు, యువతులు ఈ పరిస్థితులు చూసి వెనక్కి తగ్గే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇకపై ప్రభుత్వం లేదా స్పోర్ట్స్ అథారిటీ చొరవ తీసుకుని ప్రత్యేక హాలు, బాక్సింగ్ రింగ్, సరైన సదుపాయాలు కల్పిస్తే నర్సీపట్నం నుంచే మరిన్ని ప్రతిభావంతులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉందని కోచ్‌లు, క్రీడాకారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**25 ఏళ్ల వారసత్వం**

ఎన్టీఆర్ మినీ స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ బాక్సింగ్ శిక్షణ ప్రారంభం కాకముందే, ఇక్కడ నింజా అకాడమీ ఆధ్వర్యంలో వూషూ, కరాటే, థైక్వాండో, బాక్సింగ్ వంటి క్రీడలలో దాదాపు 25 సంవత్సరాలుగా శిక్షణ కొనసాగుతోంది. ఇప్పటివరకు సుమారు 300 మందికి పైగా క్రీడాకారులు ఈ అకాడమీ ద్వారా శిక్షణ పొందారు. వీరిలో అనేక మంది విజయాలు సాధించి స్థానిక యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. నర్సీపట్నం బాక్సింగ్ సెంటర్‌కు సమగ్ర సదుపాయాలు అందితే, స్థానిక క్రీడాకారులు దేశం తరపున మరిన్ని పతకాలు సాధించే రోజు దూరంలో లేదని క్రీడాభిమానులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# భారీ వర్షాలు కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండండి



ఎస్ ఐ పాపినాయుడు

**డుంబ్రిగూడ, పెన్ పవర్, ఆగష్టు 18:-** గత మూడు, నాలుగు రోజులుగా కురుస్తున్నా భారీ వర్షాలు కారణంగా గెడ్డలు,వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటం వలన మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ ఐ పాపినాయుడు విజ్ఞప్తి చేశారు.అలాగే స్థానిక విలేఖరుల మాట్లాడుతూ ముఖ్యంగా చిన్నపిల్లలు,పాఠశాల విద్యార్థులు గెడ్డల వైపు వెళ్లకుండా తల్లిదండ్రులు,మరియు ఉపాధ్యాయులు జాగ్రత వహించాలని,పాడుబడ్డ,మట్టి గోడలు ఉన్నా ఇండ్లలో నివాసం ఉంటున్నా వారు సురక్షితమైన ప్రాంతాలకు తరలి వెళ్లాలని, గెడ్డలు,వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటం వలన దాటే ప్రయత్నం చేయవద్దని,దూరపు ప్రాంతపు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని,ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే ఎమర్జెన్సీ నెంబర్ 112 లేదా 100 నెంబర్ కి ఫోన్ చేయవలసిందిగా అన్నారు.

# ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి.

**పలు చోట్ల పిడుగులు పడే అవకాశం**

**కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు**

**హెల్ప్ లైన్ నంబర్ల ఫోన్ చేసిన వెంటనే తక్షణ సహాయం**

**జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్**

**పాడేరు, పెన్ పవర్,ఆగష్టు 18:** వర్షాల వేళ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ సూచించారు. ఏపీ విపత్తుల సంస్థ సూచనల మేరకు పలు చోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడేప్పుడు చెట్లు, టవర్స్, పోల్స్, పొలాలు, బహిరంగ ప్రదేశాల్లో ఎవరూ ఉండరాదన్నారు. సురక్షితమైన భవనాల్లో ప్రతి ఒక్కరూ ఆశ్రయం పొందాలని, వర్షాల వేళ అందరూ తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

గోదావరి, శబరి ఫ్లడ్స్, హెవీ రైన్స్ కారణంగా ఎటువంటి విపత్తు సంభవించినా వెంటనే ఐటిడిఏ చింతూరు, సబ్ కలెక్టర్ ఆఫీస్ చింతూరులో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నంబర్ల ఫోన్ చేసిన వెంటనే తక్షణ సహాయం అందజేయడానికి యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.

ఐటిడిఏ చింతూరు, హెల్ప్ లైన్ సెల్ నంబర్లు 8121729228 / 9490026397

లేండ్ లైన్ నెంబర్ 08864 299936

సబ్ కలెక్టర్ ఆఫీస్ చింతూరు, హెల్ప్ లైన్ సెల్ నంబర్లు 8121729228 / 9490026397 08864299936.

# వర్షాలకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి: పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు

**పాడేరు,పెన్ పవర్,ఆగష్టు 18:**గత రెండు రోజులుగా అల్పపీడనం ప్రభావంతో గిరిజన ప్రాంతాల్లో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పాడేరు శాసన సభ్యులు, వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు తెలిపారు. వాతావరణ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, వచ్చే రెండు రోజులు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. వర్షాల ప్రభావంతో వాగులు పొంగిపొర్లి, కొన్ని బ్రిడ్జులు మరియు కల్వర్టులు కొట్టుకుపోయాయని, దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఆయన పేర్కొన్నారు.అత్యవసర ప్రయాణాలు తప్ప మరెక్కడికీ వెళ్లకుండా ఉండాలని, వెళ్లాల్సిన పరిస్థితుల్లో అన్ని జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులను సంప్రదించాలన్నారు.

# గంజాయి సాగు నిర్మూలనపై అధికారులు దృష్టి పెట్టండి

**ఇంచార్జి పి ఓ, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ**

**పాడేరు పెన్ పవర్,ఆగష్టు 18 :** మారు మూల అటవీ ప్రాంతాలలో గంజాయి సాగు చేయకుండా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిర్మూలనా చర్యలు చేపట్టాలని ఐటిడి ఏ ఇంచార్జి పి ఓ, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ ఆదేశించారు. సోమవారం ఐటిడి ఏ కార్యాలయంలో అటవీ శాఖ వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, డి ఆర్ డి ఏ, ఐసిడి ఎస్, ఎస్ ఎం ఐ అధికారులతో గంజాయి నిర్మాలనా కార్య క్రమాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంతం, అటవీ హక్కు పత్రాలు పంపిణీ చేసిన భూముల్లో గంజాయి సాగు చేయ కుండా ఎటువంటి పర్యవేక్షణ చేస్తున్నారని అటవీ శాఖ అధికారులను అడిగి తెలుసు కున్నారు. చెకోపోస్టుల వద్ద గంజాయి రవాణాను పకడ్బందీగా తనిఖీ చేయాలని సూచించారు. గ్రామైఖ్య సంఘాల సమావేశాలలో గంజాయి నిర్మూలనపై చర్చ జరగాలని చెప్పారు. గంజాయి సాగును విడిచి పెట్టిన రైతులకు ప్రత్యామ్నాయ పంటలను అందించాలన్నారు. మండల స్థాయి సమావేశాలలో అధికారులు పాల్గొని మండల వ్యవసాయాధికారులు, ఉద్యాన గంజాయి సాగు నివారణ ప్రక్రియపై చర్చించాలన్నారు. ఎరువులు, విత్తనాలు సకాలంలో పంపిణీ చేయాలని వ్యవసాయాధికారులకు సూచించారు. చెక్ డ్యాంల పరిధిలో గంజాయి సాగు చేయకుండా పర్యవేక్షించాలని పేర్కొన్నారు.




ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి ఎన్ బి ఎస్ నంద్, డి ఆర్ డి ఏ పిడి వి.మురళి, ఐసిడి ఎస్ పిడి ఝాన్సీ లక్ష్మి, ఎస్ ఎం ఐ డి ఇ నాగేశ్వరరావు, ఉద్యాన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద నీరు ఇంటి లోపలికి చేరుతోంది-డ్రైనేజీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,ఆగస్టు 18:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీ పరిధిలోని దొడ్డికొండ-2 గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామానికి చెందిన జుర్రా రమణ బాబు తన వేదనను తెలియజేస్తూ, చిన్నపాటి వర్షం కురిస్తేనే మురుగునీరు రోడ్డు మీద నుంచి ప్రవహించి నేరుగా ఇంటి ముందుకు వచ్చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.డ్రైనేజీ నిర్మాణంపై ఇప్పటికే పంచాయతీలో తీర్మానం చేసినా, నిధుల కొరత కారణంగా ఇప్పటివరకు ఎలాంటి నిర్మాణం చేపట్టలేదని చెప్పారు. రోజురోజుకు రోడ్డు కోతకు గురవుతూ ప్రమాదకరంగా మారుతోందని పేర్కొన్నారు. వర్షాకాలంలో ఈ పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని, భారీ వర్షాలు కురిసినపుడు ఇంటి బయట నడవడానికి కూడా పరిస్థితి ఉండదని రమణ బాబు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపించి తక్షణమే డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గ్రామస్తులు సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలని ఆశిస్తున్నారు.

# మండలంలో భారీ వర్షం. పొంగి ప్రవహిస్తున్న వాగులు.





**డుంబ్రిగుడ, పెన్ పవర్, ఆగష్టు 18:** బంగాళాఖాతం ఏర్పడిన అల్పపీడనం కారణంగా మండలంలో సోమవారం తెల్లవారి నుంచి భారీ కుండపోత వర్షం కురిసింది ఏకధాటిగా వర్షం కురవడంతో మండల కేంద్రంలోని నివాస గృహాల్లో లోపల వర్షపునీరు చేరడంతో స్థానిక గిరిజనులు పలు ఇబ్బందులు పడ్డారు. పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం గడ్డ ఉప్పొంగి ప్రవహిస్తుంది. కితలంగి రోడ్డు కాజ్వే పైన వరద నీరు ప్రవహించడంతో ఆ ప్రాంతా గ్రామాల గిరిజనులకు రవాణా స్తంభించుకు పోయింది. డోమంగి ,రంగిలిసింగి, లైగండ పలు ప్రాంతాల్లో పంట పొలాలు నీట మునిగాయి.

# కృష్ణాష్టమి పర్వదినాన్న 62 వ వార్డులో అన్నసమారాధన

మజ్జి సోమేష్ కి అభినందనలు



**ములగాడ, పెన్ పవర్, ఆగస్టు 18 :**జీవీఎంసీ పరిధి పశ్చిమ నియోజకవర్గం 62వ వార్డు ప్రకాష్ నగర్ లో కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని వసంత కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అన్నసమారాధ న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వార్డు టిడిపి అధ్యక్షులు మజ్జి సోమేష్, స్టీల్ సిటీ అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ నాయకులు బొట్టా వెంకటప్పారావు, నమ్మి శంకర్, దాడి బాలకృష్ణ పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించారు.ప్రజల్లో సేవా మనోభావం పెంపొందించే ఈ తరహా కార్య క్రమాలు ఎంతో ప్రేరణదాయకంగా ఉంటాయని మజ్జి సోమేష్ అన్నారు. వసంత కృష్ణ యాదవ సంఘం యొక్క సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు.మజ్జి సోమేష్ జనసేవలో తన తపనను ప్రతిభాపాటవాలతో నిరూపిస్తున్నారని స్థానికులు అభిప్రాయపడ్డారు.

అన్నదానంలో శ్రద్ధతో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి పుణ్యకా ర్యాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని వ్యాఖ్యానించారు.

# మద్యం సేవించే పర్మిట్ రూమ్స్ ను తక్షణమే అందు బాటులోకి తేవాలి..




**కురుపాం, పెన్ పవర్, ఆగస్టు-18:** కురుపాం ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ పరిధి లో ఏ4 మద్యం దుకాణాలు నిర్వహించే లైసెన్సదారులందరూ పర్మిట్ రూమ్ లైసెన్స్ ఫీజు ను ఆయా లైసెన్స్ ఫీజు స్లాబ్ ల ప్రకారం చెల్లించి ఏ4-బి లైసెన్స్ ను పొంది గవర్నమెంట్ ఆర్డర్ ప్రకారం మద్యం సేవించే వినియోగదారులకు పర్మిట్ రూమ్ లను తక్షణం అందుబాటులోనికి తీసుకొనిరావాలని ప్రోహిభిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. శ్రీనివాసరావు సోమవారం సూచించారు. అదే విధంగా అన్ని మద్యం షాపులలో అన్ని రకాల మద్యం బ్రాండ్లు అందుబాటులో ఉంచి ఎం.ఆర్.పి ధరలకు మద్యం విక్రయించాలని ఆదేశించారు. నియమ నిబంధనలు ఉల్లంఘించిన షాపులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బాధిత కుటుంబాలను పరామర్శ చేసిన మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి...





**కురుపాం, పెన్ పవర్, ఆగష్టు-18:** కురుపాం మండలంలోని పలు బాధిత కుటుంబాలను సోమవారం మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి పరామర్శ చేశారు. మొదటిగా కురుపాం మండలం ఎగువ కొత్త గూడ గ్రామంలో ఈ మధ్యన మరణించిన కుటుంబాన్ని పరామర్శ చేసి ధైర్యం చెప్పి అన్ని విధాలా అండగా ఉంటానని బరోసా నిచ్చారు. అనంతరం కురుపాం మండల ప్రజాశక్తి రిపోర్టర్ డిల్లేశ్వరరావు భార్య ప్రమాధవ శాత్తు జారి పడిపోవటం తో కాలికి తీవ్ర గాయం కాగా విషియం తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి పరామర్శ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, ఎంపీపీ, జెడ్పీటీసీ,ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలి..

హెచ్చరిక జారీ చేసిన గ్రామ సర్పంచ్ సమేడ వెంకట పూర్ణిమ




**పెన్ పవర్ హుకుంపేట ఆగస్టు18.** భారీ వర్షాల కారణంగా దృష్ట్యా అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు అని ఆమె అన్నారు.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఏజెన్సీ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా హుకుంపేట గ్రామ పంచాయితీ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. అత్యవసరమైతే తప్ప ప్రజలెవరూ బయటకు రావద్దని
వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలను మరియు వైర్లను గాని చేతులతో తాకవద్దని,చెట్ల కింద పాడైన భవనాల్లో ఉండకూడదని సూచించి,సురక్షిత ప్రాంతాలలో ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అత్యవసరమైతేనే తప్ప ప్రయాణాలు చేయకూడదు.
వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని కోరుతున్నాను.
వరదలు పొంగి ప్రవహించే దారిలో దాటడానికి ప్రయత్నించకూడదని ఆమె అన్నారు. మరియు పంచాయతీ. అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు

## 5 వ జోన్ జ్ఞానాపురం ఎర్రిగెడ్డ పూడికతీత పనులు పరిశీలించిన నగర మేయర్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 18 :**నగరంలో కురుస్తున్న భారీ వర్షాల వలన గెడ్డలు,కాలువలు పొంగి పొరలకుండా అడ్డంకు లు ఉన్నచోట్ల పూడికతీత పనులు నిరంతరం చేపట్టాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. సోమవా రం ఆయన 5వ జోన్ జ్ఞానాపురం ఎర్రి గెడ్డలోని పూడికతీత పనులను జీవీఎంసీ ప్రధాన వైద్యా ధికారి డాక్టర్ ఈ.ఎన్.వి.నరేష్ కుమార్, ఇంజనీ రింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.
నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలువ లు, గెడ్డలు పొంగి పొరలకుండా నిరంతరం పూడిక తీత పనులు చేపట్టి వర్షపునీరు సాఫీగా పారేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 5వ జోన్ జ్ఞానాపురంలోని ఎర్రి గెడ్డ వరదల వల న సమీప కాలనీలు మునిగే ప్రమాదం ఉన్నందు న గెడ్డలోని పూడికతీత పనులు జెసిపి సహా యంతో వేగవంతం చేయాలని ఆదేశించారు. అధికారులు ముంపు ప్రాంతాలను గుర్తించి నిరంతరం ఆయా ప్రాంతాలలో కాలువలు, గెడ్డలు పొంగకుండా చర్యలు చేపట్టాలని ఆదే శించారు. భూగర్భ డ్రైనేజీ నాళాలు లీకులు లేకుండా వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

## వర్షాలకు కాలువలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో వాటిని దాటే ప్రయత్నం చేయవద్దు

అసెంబ్లీ వైసిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు వనపల రాజేష్



గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 18: గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండలంలో గల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీనియర్ వైసీపీ నాయకులు నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు వనపల రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాలకు కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి. కాబట్టి ప్రజలు కాలువలను దాటే ప్రయత్నం చేయవద్దని, అత్యవసరం అయితేనే తప్ప ప్రజలు ఇంటి నుండి బయటకు రావద్దని తెలిపారు. విద్యుత్ స్తంభాలను తాకరాదని, అంటువ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. అధికారులు అప్రమత్తంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు.

## తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి...!



● ప్రజలకు కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ హెచ్చరిక

**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు18:** అల్పపీడనం ప్రభావంతో మండలంలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ హెచ్చరించారు. వాతావరణ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం వచ్చే రెండు రోజులు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. వర్షాల ప్రభావంతో వాగులు పొంగి ప్రవహించే అవకాశం ఉన్నందున ఎవరు వాటిని దాటి వెళ్ళరాదని, ఈ వర్షాలకు మట్టితో కట్టిన మిద్దె ఇల్లుల దగ్గర ఉండవద్దని, సురక్షితమైన ప్రాంతాల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.

## ప్రమాద స్థాయిలో ప్రవహిస్తున్న గెడ్డలు వాగులు.



**చిడిపుట్టు వంతేనా ఇరువైపులా. పోలీసులతో సహారా కాయిస్తున్న**

**సిఐ ఎస్ సన్యాసినాయుడు.**

**పెన్ పవర్ హుకుంపేట ఆగస్టు18** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం.
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా. కుసుమ వర్షాలు రీత్యా గెడ్డలు వాగులు ప్రమాద కరంగా ప్రవహిస్తున్నాయి. హుకుంపేట నుంచి చీడుపుట్టు సన్యాసమ్మ పాలెం అడ్డుమండ. మరియు నీలంపుట్టు బారాపల్లి బారామోస. తదితరు గ్రామాలకు వెళ్లే మార్గంలో చీడుపుట్టు వంతెన ప్రమాద స్థాయిలో ప్రవహిస్తున్న కారణంగా. సిఐ ఎస్ సన్యాస నాయుడు తమ సిబ్బందిని గెడ్డకు ఇరువైపులా కాపలా ఉంచారు. ప్రజలు ఎవ్వరు కూడా గెడ్డలు దాటుట దిగుట వంటివి చేయరాదు అని చేపలు పట్టుటకు సాహసాలు చేయరాదని ఆయన హెచ్చరించారు. ప్రవాహం పూర్తిస్థాయిలో తగ్గేవరకు ఎవరిని ఆ దారిలో అనుమతించమని ఆయన అన్నారు అలాగే ప్రజల చెట్ల కింద మరియు పాడుపడిన బిల్డింగ్ల కింద మరియు మట్టి గోడల ఇళ్లల్లో ఉండరాదని.ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు కరంట్ స్తంభాలను తాకరాదని అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావద్దని ఆయన హెచ్చరించారు దూర ప్రయాణాలు ఉంటే తుఫాను పూర్తిగా తగ్గు మొహం పట్టే వరకు వాయిదా చేసుకోవాలని ఆయన తెలిపారు.

## నిమ్మలపాలెం నేషనల్ హైవే లో డ్రైనేజీ ఏర్పాటు చేయాలి

హైవేకు అనుసంధానంగా ఉన్న రోడ్డుకు తారు వెయ్యాలి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 18:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సంకాడ పంచాయతీలో నిమ్మలపాలెం నేషనల్ హైవే 516 సరిహద్దులోని నిమ్మలపాలెం జంక్షన్ పరిసర ప్రాంతాల్లో డ్రైనేజీ సదుపాయాల లేమి కారణంగా స్థానికులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు, రోడ్డు ఇరువైపులా నీరు నిలిచి ఉన్న పరిస్థితి నెలకొంది. డ్రైనేజీ లేకపోవడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. స్థానిక కిరాణా షాపులకు వెళ్లే వారికి, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు ఎంతో ఇబ్బందిగా మారింది. నిల్వచేసిన నీటి కారణంగా అంటు వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక, నిమ్మలపాలెం మెయిన్ సెంటర్లో వీధిలైట్లు లేకపోవడం రాత్రిపూట ప్రమాదాలకు దారితీస్తోంది.
అంతేకాకుండా నిమ్మలపాలెం హైవేకు చేరే మార్గంలో 50 అడుగుల తారు రోడ్డును వేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదు. ఈ రోడ్డు ద్వారా అనుసంధానమయ్యే 6 గ్రామాల ప్రజలు హైవేకు చేరేందుకు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నట్లు తెలుస్తోంది.ఈ సమస్యలపై ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, టీడీపీ మాజీ జనరల్ సెక్రటరీ మామిడి నాగేంద్ర, గ్రామ కమిటీ అధ్యక్షుడు దేశగిరి గోవిందరావు, కోశాధికారి దేశగిరి సంజీవరావు, గ్రామ పెద్దలు దేశగిరి గంగాధర్ తదితరులు సమావేశమై విజ్ఞప్తి చేశారు.ప్రజల హక్కులను కాపాడే దిశగా అధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ పాడేరు పర్యటన



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 18:**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు పీ.వి.ఎన్. మాధవ్ ఈనెల 21వ తేదీ (గురువారం) అల్లూరి జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మటం శాంత కుమారి ఆదేశాల మేరకు, గూడెం కొత్త వీధిలో బీజేపీ మండల ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించినట్లు బీజేపీ గూడెం కొత్తవీధి మండల అధ్యక్షులు కాకురు శేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, పర్యటనలో భాగంగా జిల్లా స్థాయి నుంచి పంచాయతీ స్థాయి వరకూ,బూత్ కమిటీల నాయకులు, కార్యకర్తలు, బీజేపీ శ్రేణులు, ప్రజలు భారీగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నూతన అధ్యక్షుడిగా ఎంపికైన పీ.వి.ఎన్.మాధవ్ ను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్వయంగా ఆమోదించారని, ఆయన నాయకత్వంలో బీజేపీ మరింత బలపడుతుందని పేర్కొన్నారు.ఇదే సందర్భంగా ఈ నెల 21వ తేదీన అల్లూరి జిల్లాలో "బీజేపీ సారధ్యం" కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజా ప్రయోజన కార్యక్రమాలను ఇంటింటికీ చేర్చే లక్ష్యంతో పనిచేయనున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్, బీజేపీ ఎంపీటీసీ రీమల రాజేశ్వరి, జిల్లా ఐటీ కన్వీనర్ పండ ఈశ్వరరావు, బోండ్ల చిరంజీవి, ఎం. రామ్ కిరణ్ కుమార్, ఆర్. పాల్, ఏం. లక్ష్మణరావు, బి. వెంకట్, ఎల్. ప్రసాద్, ఎల్. రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మత్స్యరస విశ్వేశ్వరరాజును మర్యాదపూర్వకంగా కలిసిన బొబ్బిలి లక్ష్మణ్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 18:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన బొబ్బిలి లక్ష్మణ్ పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరాజును మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు దుస్సాలువా కప్పి ఘనంగా సన్మానించారు.తనను ఈ కీలక పదవికి పరిచయం చేయడంలో సహకరించినందుకు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుకు బొబ్బిలి లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి జడ్పిటిసి పోతురాజు బాలయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. పార్టీలో తన నూతన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించనున్నట్లు బొబ్బిలి లక్ష్మణ్ ఈ సందర్భంగా తెలిపారు.

## బోసారి గెడ్డ లో బాహుబలి సిన్ రిపీట్...

**ఆసుపత్రికి వెళ్లేందుకు బిడ్డతో తండ్రి సాహసం**

**పాడేరు పెన్ పవర్,ఆగస్టు 18:** అల్లూరి జిల్లా పెదబయలు,పాడేరు మండలాలకు అనుకోని ఉన్న పెద్దకోడపల్లి పంచాయితీ పరిధిలో చెక్కరాయి. బోసారి అనుకుని ప్రవహించే మత్స్య గెడ్డ భారీ వర్షలకు వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తుంది ఇనేపథ్యంలోనే చెక్కరాయ గ్రామానికి చెందిన అర్మా కాంతారావు
తలసేమియా వ్యాధితో బాధపడుతున్న కొడుకు జస్వంత్ ను రక్తం ఎక్కించేందుకు గడువు రావడంతో ఇంట్లో ఉంటే ఏమైపోతాడో అని భయంతో ఉదృతంగా ప్రవహిస్తున్న మత్స్యగెడ్డ వాగులో అర్మా కాంతారావు తనాకొడు తేజస్వంత్ ను భుజాలపై ఎత్తుకొని ఒడ్డుకు చేరుకుని జిల్లా ఆస్పత్రి పాడేరుకు చేరుకున్నాడు. వాగు దాటేటప్పుడు వరద ఉధృతి పెరిగి జరగరానిది ఏదైనా జరిగితే ప్రాణాల సైతం కోల్పోయే పరిస్థితి వుంది అని ఈ ఘటన చూసిన స్థానికులు అన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ పలుమార్లు సంబంధిత నాయకులకు,అధికారులకు మాకు వంతెన కావాలని మొరపెట్టున్న ఫలితం లేదన్నారు. బోసారి. చెక్కరాయి ఊర్ల మధ్యలో మత్స్య గెడ్డ వంతెన నిర్మిస్తే ఇలాంటి దృశ్యాలు చూడాల్సిన పని లేదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లలేని పరిస్థితాని మా బాధలు, కష్టాలు పరిస్థితులు ఎప్పుడు తీరుతాయోనాని ఆవేదన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిలు, నూతన రహదారులు నిర్మిస్తున్నారు చాలాఅభినందనీయం గాని బోసారి. మత్స్య గెడ్డ వద్ద ప్రభుత్వం చొరవా తీసుకుని బ్రిడ్జి ని



నిర్మించి ఇలాంటి దృశ్యాలు పునరావృతం కాకుండా చూస్తారని గ్రామస్తులు ధర్మారావు, కాంతారావు, కోటిబాబు పలువురు కోరారు.

## గూడెం కొత్త వీధిలో భారీ వర్షాలు - గిరిజన ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 18**: గూడెం కొత్త వీధి మండలంలోని పలు గిరిజన గ్రామాల్లో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాలతో గ్రామీణ ప్రాంతాలలో రహదారులు తడిసి ముద్దవుతున్నాయి. కొన్నిచోట్ల లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోయి ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొన్ని గ్రామాలకు రాకపోకలు కూడా అడ్డంకులు ఏర్పడుతున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో, ఆ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాడేరు నియోజకవర్గ వైసిపి కోశాధికారి దామనాపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ సూచించారు.వాతావరణ శాఖ హెచ్చరికలు ప్రకారం, రాబోయే 24 గంటల్లో భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున, అత్యవసరమైతే తప్ప ఇంటి వెలుపలకి రావద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.ప్రభుత్వం, స్థానిక అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. అంటువ్యాధుల ప్రబలకుండా ముందుకు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సిబ్బంది, సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేశారు. కాలువలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని వివరించారు. పంట పొలాలను పరిరక్షించుకోవాలని తెలిపారు.

## జానపద కళలకు ప్రోత్సాహం అవసరం:

- జానపద కళలు మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి, జానపద కళలు మరియు సృజనాత్మక అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం శాఖాధిపతి డాక్టర్ తరపట్ల సత్యనారాయణను సోమవారం రాజమహేంద్రవరంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ గంగులయ్య మాట్లాడుతూ
"జానపద కళలపై మీరు చేసిన పరిశోధన అసాధారణం. ఇలాంటి కళలను పరిరక్షించేందుకు, అభివృద్ధి చెందేందుకు మీలాంటి పండితుల సలహాలు, సూచనలు ఎంతో అవసరం" అని పేర్కొన్నారు.అనుక్షణం జానపద కళల అభివృద్ధికి తన వంతు పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉన్నానని, అవసరమైన సహకారం అందిస్తానని డాక్టర్ సత్యనారాయణ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ చైర్మన్ డాక్టర్ గంగులయ్యకు దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించి,తాను పరిశోధించిన జానపద సాహిత్య గ్రంథాలను బహుకరించారు.

## జీకే వీధిలో ప్రమాదకరంగా నిలిచిన చెట్టు- వాహనదారులలో భయాందోళన





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్ట్ 18:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి పెట్రోల్ బంక్ సమీపంలో రోడ్డుకు ఆనుకుని ఉన్న ఓ పెద్ద చెట్టు కూలిపోయేందుకు సిద్ధంగా ఉండటంతో ప్రజల్లో భయాందోళన నెలకొంది. ఇటీవల సోమవారం కురిసిన భారీ వర్షాలకు చెట్టు కొమ్మలు విరిగి కిందపడటంతో ఈ ప్రాంతం అంతటా ప్రమాదకరంగా మారింది. ప్రతిరోజూ ఈ మార్గం మీద అనేక వాహనదారులు, పాదచారులు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే చెట్టు నుంచి కొమ్మలు విరిగి పడుతున్న నేపథ్యంలో వారు ఈ మార్గంలో ప్రయాణించడాన్ని సాహసంగా భావిస్తున్నారు. అక్కడి స్థానికులు, వాహనదారులు సంబంధిత అధికారులను స్పందించి వెంటనే చెట్టును తొలగించాలని కోరుతున్నారు.అధికారులు దీనిపై తక్షణ చర్యలు తీసుకుని, ప్రజల ప్రాణభద్రతకు హాని లేకుండా చూడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## దారకొండను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి: మండల సాధన కమిటీ డిమాండ్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్ట్ 18:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పరిధిలోని దారకొండను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని మండల సాధన కమిటీ డిమాండ్ చేసింది. సీలేరు రైతు భరోసా కేంద్రంలో సోమవారం జరిగిన సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. ఈ సమావేశంలో పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు, సాధన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు సుంకర విష్ణుమూర్తి, మార్కు రాజు, కారే శ్రీనివాస్, చిటికెల రాము, సదరం మారిబాబు మాట్లాడుతూ ు సీలేరు, దుప్పిలివాడ, దారకొండ, గుమ్మిరేవులు, ఏ.దారకొండ, గాలికొండ పంచాయతీలు ఎన్నో దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం, రవాణా, సంక్షేమం వంటి రంగాల్లో ఈ గ్రామాలు చాలా వెనుకబడి ఉన్నాయని తెలిపారు.దారకొండను మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తే, ఈ ఆరు పంచాయతీల పరిధిలో అభివృద్ధికి బాటలు పడతాయని అభిప్రాయపడ్డారు. మారుమూల గిరిజన గ్రామాల్లో ఉపాధ్యాయుల కొరత, బడుల నిష్క్రియత వంటి సమస్యలు దశాబ్దాలుగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ డిమాండ్‌ను సాధించుకునేందుకు ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఎస్పీ, సబ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పి.ఓ, ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా ఇన్‌ఛార్జ్ గిడ్డి ఈశ్వరి తదితరులకు వినతిపత్రాలు అందించడం జరుగుతుందని నాయకులు వెల్లడించారు. ఇకపై ఈ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తూ మండల కేంద్రం సాధించుకునే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.మండల సాధన కోసం ప్రభుత్వ కార్యక్రమాలు, అధికారుల పర్యటనలు, ప్రభుత్వ కార్యక్రమాలు బాయ్ కట్ చేసే విధంగా ఉద్యమాన్ని ఉధృతం చేయాలని నాయకులు నిర్ణయించారు. పార్టీలకు అతీతంగా ప్రజలు ఐక్యంగా నిలబడి, మండల కేంద్రాన్ని సాధించేందుకు కృషి చేయాలని కమిటీ పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమంలో మనోజ్ కుమార్, గోవిందు, బాలు, సొన్ను, మన్మదరావు, సుందర్రావు, ధర్మ, జగన్, వరప్రసాద్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించిన మంప ఎస్ఐ శంకర్రావు




**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు18:**అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని రేవళ్లు, నిమ్మలపాలెం వెళ్లే రోడ్డుకు అడ్డంగా సోమవారం ఉదయం చింత చెట్టు విరిగిపడింది. దీనితో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీనితో మంప ఎస్సై శంకర్రావు వెంటనే స్పందించి, హుటాహుటిన నిమ్మలపాలెం వెళ్లి, జెసిబి యంత్రం సాయంతో చింతచెట్టును తొలగించారు. దీనితో రాకపోకలు యధావిధిగా సాగాయి.

## కొండవాలు ప్రాంతాల్లో పర్యటించిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 18 :** జీవీఎంసీ 90, 91, 57, 56వ వార్డులో ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పర్యటించారు. 90, 91వ వార్డులో లక్ష్మినగర్, ఇ-బ్లాక్, ఎఫ్-బ్లాక్లో ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు నిర్మించిన రిటైనింగ్ వాల్స్, కొండవాలు ప్రాంతాల్లో ప్రజల ఇబ్బందులను, స్థానిక సమస్యలను గుర్తించి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అదేవిధంగా 57వ వార్డ్ శ్యామ్ నగర్ కాలనీ, 56వ వార్డ్ చాకలిగడ్డలో కాలువ పారుతున్న నీరు పొంగి రోడ్ల మీదకి, వీధుల్లోకి వచ్చిన విషయం చేసుకొని, సంబంధిత జీవీఎంసీ అధికారులతో సందర్శించి పరిశీలించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్-5 రాము, ఈఈ ప్రసన్న, 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, 56వ వార్డ్ కార్పొరేటర్ శరగడం రాజశేఖర్, నారిపిన్ని సత్తిరాజు, యలమంచిలి ప్రసాద్, నరవ అనూష, శరగడం అరుణ్ కుమార్, పెంటకోట అజయ్, పెంటకోట రాజు, జీవ మరియు కూటమి నాయకులు పలువురు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 18 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## సింహాద్రి అప్పన్న నిత్య అన్న ప్రసాదానికి విరాళం



**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 18 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి నిత్యాన్న ప్రసాదమునకు?విశాఖపట్నం, సీతమ్మధారకు చెందిన ఆక్సిజన్ టవర్స్ నివాసితులు నరశిపురం మాధవరావు, రాధా రాణి దంపతులు సింహాద్రి అప్పన్న నిత్య అన్న ప్రసాదానికి రూ.లక్షా 116లు విరాళంగా అందజేశారు.
?ఈ విరాళాన్ని దాత దంపతులు ఆలయ పీఆర్ఓ కార్యాలయంలో డొనేషన్ కౌంటర్ నందు నగదు చెల్లించి, రసీదు పొందారు. ఈ వితరణకు గుర్తుగా, వారికి ఆలయ సీనియర్ సహాయకులు సూర్యనారాయణ స్వామివారి నిత్యాన్న ప్రసాదం బాండ్‌ను అందజేశారు. ?అనంతరం, దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ వేద పండితులు వారికి వేదాశీర్వచనం పలికి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు..

## ప్రజా ఫిర్యాదుల వేదికలో 20 ఫిర్యాదుల స్వీకరణ

### సత్వర పరిష్కారం కోసం జిల్లా అదనపు ఎస్పీ ఆదేశాలు





**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 18 :** అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మార్గదర్శకత్వంలో జిల్లా అదనపు ఎస్పీ ఎల్. మోహన్ రావు పాల్గొని, ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 20 ఫిర్యాదులు అందగా, వాటిలో 19 భూ తగాదాలకు, 1 సైబర్ మోసాలకు సంబంధించినవిగా గుర్తించబడ్డాయి. అదనపు ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశిస్తూ ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించి, వాస్తవాలను నిర్ధారించిన వెంటనే చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని, ఏ ఫిర్యాదూ వాయిదా పడకుండా, 7 రోజులలోపే విచారణ పూర్తి చేసి, తక్షణ పరిష్కారం అందించాలని, చేపట్టిన చర్యలపై నివేదికను జిల్లా పోలీసు కార్యాలయానికి తప్పనిసరిగా సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రజలతో ముఖాముఖిగా చర్చిస్తూ వారి సమస్యలను శ్రద్ధగా అదనపు ఎస్పీ విన్నారు. ప్రజలకు వేగంగా న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత. ప్రజల విశ్వాసానికి తగ్గట్టుగా న్యాయపరమైన పరిష్కారం ఇవ్వడానికి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మల్లేశ్వరరావు, శిరీషతో పాటు ఇతర పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 5 ఫిర్యాదులు

## ఫిర్యాదులపై సంబంధిత అధికారులకు జెడ్సీ జెడ్సీ హైమావతి ఆదేశాలు




**వేపగుంట, పెన్ పవర్, ఆగస్టు 18** : జీవీఎంసీ, జోన్ 8, (పబ్లిక్ గ్రీవెన్స్) ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 5 ఫిర్యాదులు వచ్చాయి. జోనల్ కమిషనర్ కె హేమావతి ఆదేశాలు మేరకు గ్రీవెన్స్ ఫిర్యాదులు నిర్ణీత సమయంలో ఎంక్వయిరీ చేసి, నివేదికను అందించాలని అధికారులకు జెడ్సీ సూచించారు. నేటి ఫిర్యాదుల్లో ప్రధానంగా యుజిడికి 2, ఏ.ఎమ్.హెచ్.ఓ 1, ఈఈ 1, వాటర్ సప్లై ఏఈకి 1, వచ్చాయి. ఫిర్యదులను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్ళి, పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్యలపై సానుకూలంగా స్పందించి, సత్వర న్యాయం అందించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ 8, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాలు అయినా కోపరేటివ్ కాలనీ, బాలాజీ నగర్, రెల్లి విధి పర్యటించిన ఎమ్మెల్యే.....

## రక్షణ చర్యలు వెంటనే తీసుకోవాలి సంబంధిత అధికారులకి ఆదేశం...





**చోడవరం పెన్ పవర్ ఆగస్టు 18:**చోడవరం నియోజకవర్గ పరిధిలోని పలు ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.ఎస్ రాజు సోమవారం విస్తృతంగా పర్యటించారు. త్వరితగతిన సామాన్య ప్రజానీకంకు ఈ తుఫాను వలన ఏర్పిడిన ఇబ్బందులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా చోడవరం పట్టణంలో ముంపుకి గురైన కోపరేటివ్ కాలనీ, బాలాజీ నగర్,రెల్లి వీధి,

చీడికాడ రోడ్డు తదితర ప్రాంతాలలో పర్యటించి అక్కడ నిలిచి పోయిన నీటిని పరిశీలించి ఈ నీటిని దిగువ ప్రాంతాలకు మళ్లించే విధంగా కాలువలు తప్పిస్తున్నట్టు ఆయన చెప్పారు.మేరకు తగులు చర్యలకు అధికారులను ఆదేశించారు.ఆదివారం రాత్రి నుండి కురుస్తున్న వర్షాలకు పడిపోయిన వృక్షాలను జేసీబీ తో దగ్గర ఉండి తొలగించారు.అలాగే విజయరామరాజుపేట కొట్టుకుపోయిన బ్రిడ్జిని కూడా ఆయన పరిశీలించారు.వర్షాలు మరింత ఉధృతమైతే ముంపు ప్రాంత బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర రైతు తెలుగు ఉపాధ్యక్షులు గూనురు. మల్లు నాయుడు,మాజీ ఎంపీపీ పెదబాబు, చోడవరం టౌన్ ప్రెసిడెంట్ చిన్న వార్డ్ మెంబర్ తానవరకు శ్రీనివాస్,సకురుకోటి, కనకమాలక్ష్మి విష్, గూనురు ప్రభాకర్, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు...

# నీట్‌లో ఈ ఏడాది నుంచి ఎస్.సి. విద్యార్థులకు లాంగ్ టర్మ్ కోచింగ్





- వచ్చే ఏడాది నుంచి శతశాతం హాస్టల్ సీట్లు భర్తీచేయలేని వార్డెన్లపై క్రమశిక్షణ చర్యలు
- సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పాలి
- విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై అత్యంత శ్రద్ధ చూపాలి
- హాస్టళ్లలో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలి
- మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ఆదేశాలు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగష్టు 18** :సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో చేరుతున్న విద్యార్థులు, విద్యార్థినులకు మంచి నాణ్యతతో కూడిన ఆహారం, విద్య అందించడం ద్వారా వారు పరిశుభ్ర, ఆరోగ్యకర, సౌకర్యవంతమైన వాతావరణంలో చదువుకొనే పరిస్థితులు కల్పించే దిశగా సంక్షేమ అధికారులు హాస్టళ్లలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పేందుకు కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోల బాల వీరంజనేయ స్వామి ఆదేశించా రు. నగరంలోని రుషికొండలో వున్న గీతం విశ్వ విద్యాలయంలోని మదర్ థెరిసా ఆడిటోరియం లో సాంఘిక సంక్షేమశాఖ ప్రాంతీయ సదస్సు సోమవారం నిర్వహించారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ, డా.అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి తదితర తొమ్మిది జిల్లాలకు చెందిన సాంఘిక సంక్షేమ ఉప సంచాలకులు, సంక్షేమ అధికారులు, సహాయ సంక్షేమాధికారు లు, హాస్టళ్ల సంక్షేమాధికారులు 230 మంది ఈ సదస్సులో పాల్గొన్నారు. హాస్టళ్లలో సీట్ల భర్తీ, ఎస్.ఎస్.సి., ఇంటర్‌లో విద్యార్థుల ఉత్తీర్ణత, హాస్టల్ భవనాల మరమ్మత్తులు, డైట్ బిల్లుల చెల్లింపు, పారిశుద్ధ్య నిర్వహణ, మెనూ ప్రకారం నాణ్యమైన భోజన వసతి కల్పించడం, హాస్టళ్ల తనిఖీలు తదితర అంశాలపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ డైరక్టర్ లావణ్యవేణి, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం.నాయక్‌లతో కలసి మంత్రి జిల్లాల వారీగా, అంశాల వారీగా సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి డా.బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ హాస్టల్‌లోని విద్యార్థులు, విద్యార్థినులకు వార్డెన్‌లే గార్డియన్‌లుగా వ్యవ హరించి వారిని ప్రతిభావంతులైన విద్యార్థులు గా తీర్చిదిద్దే బాధ్యత తీసుకోవాలని సూచించా రు. ఎస్.సి. విద్యార్థులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపడు తోందని, వాటిని ఆయా విద్యార్థులు వినియోగిం చుకొనేలా వార్డెన్లు చొరవ చూపాలని కోరారు. ఇంటర్ ఉత్తీర్ణత సాధించి గత ఏడాది నీట్‌లో కొద్దిపాటి ర్యాంకు తేడాతో సీట్లు పొందలేకపో యిన ఎస్.సి. విద్యార్థుల కోసం సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో లాంగ్ టర్మ్ కోచింగ్ ఇవ్వనున్నట్టు మంత్రి చెప్పారు. ఈ ఏడాది సీటు సాధించలేని వారెవరైనా వుంటే వారిని లాంగ్ టర్మ్ కోచింగ్ వినియోగించుకొనేలా ప్రోత్సహించాలని కోరారు. హాస్టళ్లలో చదివిన ఏఒక్క విద్యార్థి పదో తరగతి, ఇంటర్‌లో ఫెయిల్ కావడానికి వీల్లేదని స్పష్టంచేశారు.

హాస్టళ్లలో వందశాతం ప్రవేశాలు జరిగి సీట్లన్నీ భర్తీ కావలసి వుందని మంత్రి స్పష్టంచేశారు. శతశాతం సీట్ల భర్తీ వచ్చే ఏడాది నుంచి జరగాలని స్పష్టంచేశారు. ఈ ఏడాది వరకు కనీసం 75శాతం సీట్లు భర్తీ కావాలన్నారు. హాస్టళ్లలో చదివే విద్యార్థులంతా శతశాతం ఉత్తీర్ణత సాధించి హాస్టల్ నుంచి బయటకు వెళ్లాలన్నారు. హాస్టళ్లలో మెరుగైన పరిస్థితులు వుండి, నాణ్యమైన భోజనం, విద్య అందించిన పుడు, తమ పిల్లలకు హాస్టల్‌లో చదివిస్తే మంచి భవిష్యత్తు వుంటుందని తల్లిదండ్రుల్లో భరోసా కలిగినపుడు హాస్టళ్లలో చేర్పించేందుకు వారు పోటీపడతారని మంత్రి స్పష్టం చేశారు. వచ్చే ఏడాది నుంచి శతశాతం హాస్టల్ సీట్లు భర్తీచేయ లేని వార్డెన్లపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామ ని స్పష్టంచేశారు.హాస్టళ్ల విద్యార్థులకు ప్రతినెలా క్రమం తప్పకుండా వైద్యాధికారులతో ఆరోగ్య తనిఖీలు చేయిస్తూ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ప్రతినెలా వైద్యాధికా రులు, వారానికోసారి ఏ.ఎన్.ఎం.ల ద్వారా ఆరోగ్య తనిఖీలు చేయించాలన్నారు. విద్యా ర్థుల ఆరోగ్యాన్ని నిత్యం గమనిస్తూ ఏ విద్యార్థి అయినా అనారోగ్యానికి గురైన వెంటనే తక్షణ వైద్యం అందించాలన్నారు. పాము కాటుకు గురైన విద్యార్థులకు సహాయం అందించడంలో జాప్యం జరిగితే వారి ప్రాణాలకే ముప్పు ఏర్పడు తుందని, అటువంటి పరిస్థితులకు తావులేకుం డా వెనువెంటనే వైద్యం అందేల చర్యలు చేపట్టాలన్నారు. వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలి, విద్యార్థులు వీటికి గురయ్యే అవకాశం వుందని అందువల్ల హాస్టళ్లలో నీరు నిల్వలేకుండా చూడటం, వేడిచేసిన నీటిని అందించడం, పారిశుద్ధ్య పరిస్థితులు నెలకొల్పడం ద్వారా కాలానుగుణ వ్యాధులకు తావులేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మంత్రి ఆదేశించారు. మెనూ అమలుపై పర్యవేక్షణకు విద్యార్థులతో కూడిన కమిటీలు వేయాలని చెప్పారు. హాస్టళ్లలో అందిస్తున్న ఆహారం నాణ్య తపై విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అభిప్రా యాలు తెలుసుకుంటామని పేర్కొన్నారు. వార్డెన్లు విద్యార్థులతో పాటుగా హాస్టళ్లలోనే బసచేయాలని అప్పుడే విద్యార్థులు హాస్టల్ బయటకు వెళ్లే పరిస్థితి ఏర్పడదని చెప్పారు. బయటకు వెళ్లి రోడ్డుప్రక్కన దొరికే తినుబండా రాలు తీసుకోవడం వల్ల విద్యార్థులు అస్వస్థ తకు గురవుతున్నారని, దీనిని నివారించి హాస్టల్‌లోనే వారికి ఆరోగ్యకర ఆహారాన్ని అందించాలన్నారు.సహాయ సంక్షేమాధికారులు, ఉప సంచాలకులు తమకు కేటాయించిన లక్ష్యం మేరకు హాస్టళ్లను ప్రతినెలలో తనిఖీచేసి నివేదికలు అందజేయాలని ఆశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం.నాయక్ ఆదేశించారు. రానున్న రోజుల్లో సంక్షేమ అధికారుల పనితీరు, సామర్థ్యం ఆధారంగానే బదిలీలు చేపట్టేలా మార్గదర్శకాలు రూపొందిస్తున్నామని చెప్పారు. సంక్షేమ అధికారులంతా బాధ్యతతో పనిచేసి హాస్టళ్ల నిర్వహణలో గణనీయమైన మార్పును తీసుకురావాలని కోరారు. విద్య, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, నిర్వహణ తదితర అన్ని సూచికల్లో పనితీరు మెరుగుపడేలా పర్యవేక్షణ చేయనున్నామని పేర్కొన్నారు. హాస్టళ్ల మరమ్మత్తులకోసం నిధులు విడుదల చేయడం జరిగిందని ఆ నిధులను వినియోగించి సకాలం లో నాణ్యతగా మరమ్మత్తులు జరిగేలా పర్యవే క్షణ చేయాలని సూచించారు.సాంఘిక సంక్షేమ శాఖ డైరక్టర్ లావణ్యవేణి మాట్లాడుతూ హాస్టల్ సంక్షేమ అధికారులకు ప్రతినెలా 7వ తేదీలోపు డైట్ బిల్లులు ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలని, వాటిని సహాయ సంక్షేమాధికారులు పరిశీలించి ఆనెల 16లోపు ట్రజరీలో సమర్పించాలని చెప్పారు.

ఈ సమావేశంలో విశాఖ జిల్లా ఉప సంచాలకు లు కె.రామారావు, రాష్ట్ర కార్యాలయం డి.డి. లక్ష్మీ సుధ, అన్ని జిల్లాల డి.డి.లు, ఏ.ఎస్. డబ్ల్యు.ఓ.లు, హెచ్.డబ్ల్యు.ఓ.లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సెమినార్ ప్రారంభోత్సవం.





**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 18:**-చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు జరిగిన మేధోసంపత్తి హక్కులు ఆవిష్కరణలు మరియు సృజనాత్మకత అనే అంశములపై జాతీయ సెమినార్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.విజయభారతి ఆధ్వర్యంలో జాతీయ సెమినార్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా శ్రీ వై బాబ్జి హైకోర్టు,సుప్రీంకోర్టు న్యాయవాది మాట్లాడుతూ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ లో మేధో సంపత్తి అనేది మానవ మేధస్సు యొక్క కనిపించని సృష్టిని కలిగిఉన్న ఆస్తి వర్గం అనేక రకాల మేధోసంపత్తి అత్యంత ప్రసిద్ధరకాలు పేటెంట్లు కాపీరైట్‌లు,ట్రేడ్‌మార్క్‌లు మరియు వాణిజ్య రహస్యాలు మేధో సంపత్తి యొక్క ఆధునిక భావనచాలా చట్టపరమైన వ్యవస్థలలో మేధో సంపత్తి సర్వసాధారణమైంది. దాని గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది ఆంధ్ర యూనివర్సిటీ బోటనీ ప్రొఫెసర్ డాక్టర్ బోడయ్య పడాల్ మాట్లాడుతూ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ పై అందరూ అవగాహన కలిగి ఉండాలని మేధో సంపత్తి అనేది ఒక వ్యక్తి లేదా సంస్థ యొక్క మేధోపరమైన కృషి వల్ల ఏర్పడిన సృష్టి. ఇది సాధారణంగా భౌతిక వస్తువులకు సంబంధించినది కాదు, కానీ మెదడుతో సృష్టించబడిన వాటికి సంబంధించింది. ఈ సృష్టిని చట్టపరంగా రక్షించడం కోసం మేధో సంపత్తి హక్కులు ఉపయోగపడతాయి. విద్యార్థినీ విద్యార్థులకు మేదోసంపతి హక్కులు గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముందుగా ప్రార్థనతో,సాంస్కృతిక కార్యక్రమాలతోప్రారంభించడం జరిగింది.దాన్ని సద్వినియోగంచేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయ భారతి తెలియజేశారు.19 తేదీ ఈరోజు జాతీయ సెమినార్ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుంది ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# మండల పార్టీ కన్వీనర్ ను పరామర్శించిన.ఎన్ సింహాచలం

**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 18.పెన్ పవర్.**పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గం గుమ్మలక్ష్మీపురం మండల పార్టీ కన్వీనర్ అడ్డాకుల నరేష్ ఆరోగ్యం బాగు లేని విషయం తెలుసుకొని కూటమి నాయకులు,బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు,నిమ్మక సింహాచలం,పరామర్శించారు. ఆయన ఆరోగ్యం పరిస్థితి అడిగి తెలుసుకొన్ని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమానికి,టిడిపి,జనసేన, బిజెపి,కూటమి నాయకులు, కార్యకర్తలు, పరామర్శించారు.



# కొమ్మాది చెరువును టూరిస్టుల కోసం

## బోటింగ్ సదుపాయం కల్పించే ప్రతిపాదన చేయాలని సూచించిన గంటా



**భిమిలి, పెన్ పవర్, ఆగస్టు 18** :జీవీఎంసీ 6 వ వార్డు పరిధిలోని కొమ్మాది చెరువును భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరా వు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు తో కలిసి సోమవారం సందర్శించారు. అభివృద్ధి చెందిన ప్రాంతంలో ఉన్న చెరువులో వర్షపు నీరు నిల్వ ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని జోన్ 2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజును ఎమ్మెల్యే ఆదేశించారు. నీరు చెరువులోకి పారడానికి ఏర్పడిన అడ్డంకులను తొలగించాలని చెప్పారు. టూరిస్టుల కోసం బోటింగ్ సదుపాయం కల్పించే ప్రతిపాదన చేయాలని సూచించారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, నాయకులు దాసరి శ్రీనివాస్, పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, మాన్యాల సోంబాబు, కె.అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.



## చింతపల్లి బీసీ హాస్టళ్ల కన్నా అనాధాశ్రమాలే నయం

- గిరిజన సంఘం అధ్యక్షులు
- బోనంగి చిన్నయ్యపడాల్



**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 18:-** చింతపల్లి బిసి హాస్టల్ కన్నా అనాధ ఆశ్రయం మేలు ఘోరంగా ఉన్న బీసీ హాస్టల్లో విద్యార్థినులంతా గిరిజనులే. 4 రూములు. 78 మంది పిల్లలు. హాస్టల్ మొత్తం పెచ్చులు ఊడిపోయి రూములు మొత్తం వర్షపు నీటితో తడిసిపోతుంది అయినా పట్టించుకోని బీసీ వెల్ఫేర్ అధికారులు. వారానికి ఒక్కరోజే వార్డెన్ రాక, మిగతా రోజులు అంతా వంట మనుషులే పరివేక్షకులు అని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం చింతపల్లి మండలంలోని ఐ టి డి ఏ క్వార్టర్స్ లో గత కొన్ని సంవత్సరాలుగా బిసి వెల్ఫేర్ హాస్టల్ నడుస్తుంది. గతంలో ఈ ప్రాంతం నుంచే కాక. కింద ప్రాంతాల నుంచి వచ్చి ఈ హాస్టల్ ల్లో చదువుకునేవారు. ఇప్పుడు బీసీ పిల్లలు తక్కువ గిరిజన పిల్లలు ఎక్కువగా ఉన్నారు. పైపెచ్చు ఎప్పుడో కట్టిన క్వార్టర్ బిల్డింగ్ కావడంవల్ల పూర్తిగా శిథిల వ్యవస్థకు వచ్చింది. 78 మంది పిల్లలకు నాలుగు గదులే ఉన్నాయి అది కూడా పైన కవర్లు కట్టి ఉంది. లోనవైపున పెచ్చులు ఊడి పడిపోతున్నాయి అయినా అధికారులకు చలనం లేకపోవడం హాస్టల్ అనాధాశ్రయమం అనే రీతిలో ఈ హాస్టల్ ఉన్నది. బిల్డింగ్ రిపేర్ కోసం రెండు లక్షలు వచ్చిందని చెప్తున్నా కనీస మరమ్మతు చేయడానికి నోచుకోలేదని మండిపడ్డారు,వారానికి ఒక్కరోజే వార్డెన్ వస్తుంటారని విద్యార్థినులు వాపోయారు. ఈ వారం రోజులపాటు వంట మనుషులే వార్డెన్ రూపంలో అవతారం ఎత్తుతారని అన్నారు. ప్రభుత్వం మరియు జిల్లా స్థాయి అధికారులు స్పందించి విద్యార్థినిలు యొక్క హాస్టల్ రూమ్ ల సమస్య పరిష్కరించకపోతే విద్యార్థినులందరూ సమస్య పరిష్కారం కోసం రోడ్డుమీదకు వస్తారని హెచ్చరించారు.

## భీమసింగి వంతెనపై ఉప్పొంగుతున్న కాలువ,

- నిలిచిపోయిన జన జీవనం
- వరద ఉధృతికి నిలిచిపోయిన రాకపోకలు, నిత్యావసరాలకు ఇబ్బందులు



**చింతపల్లిపెన్ పవర్ ఆగష్టు 18:-** చింతపల్లి మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చ భీమసింగి గ్రామం అతలాకుతల మవుతోంది. గ్రామంలోని ప్రధాన రహదారిలో ఉన్న వంతెనపై నుంచి ప్రవహించే కాలువ ఉధృతంగా పొంగి ప్రవహిస్తోంది. ఈ కారణంగా ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. కాలువలో వరద ప్రవాహం పెరగడంతో రోడ్డుపై దాదాపు ఐదు అడుగుల మేర నీరు నిలిచిపోయింది. దీంతో, గ్రామంలోని ప్రజల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఆస్పత్రులకు వెళ్లాలన్నా, నిత్యావసర సరుకులు తెచ్చుకోవాలన్నా బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులు, ఉద్యోగులు, కూలీలు కూడా తమ పనులకు వెళ్లలేకపోతున్నారు. ఎప్పుడూ రద్దీగా ఉండే భీమసింగి వంతెన ప్రస్తుతం నిర్మానుష్యంగా మారింది.

గ్రామ ప్రజలు అధికారుల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ వరదలు గ్రామ ప్రజల జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయి.

## వర్షాలకు కుంగిన కడశిల్ప రోడ్డు





**చింతపల్లి పెన్ పవర్ ఆగష్టు 18:-** చింతపల్లి మండలం కొత్తపాలెం పంచాయితీలోని కడశిల్ప గ్రామా రోడ్డు పూర్తిగా దెబ్బతింది. రోడ్డుపై ఏర్పడిన పెద్దపెద్ద గుంతల వల్ల ప్రయాణం నరకప్రాయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు మీదుగా ప్రయాణం అంటేనే గుండెల్లో దడ పుడుతోందని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నామని గ్రామస్తులు చెబుతున్నారు. ముఖ్యంగా అత్యవసర పనుల మీద వెళ్లేవారు, విద్యార్థులు, గర్భిణీ స్త్రీలకు ఈ రోడ్డు మరింత ఇబ్బందిగా మారింది. గ్రామంలోకి నిత్యావసరాలు, వైద్య సేవలు అందించే వాహనాలు కూడా రావడానికి ఇబ్బంది పడుతున్నాయి. ఈ రోడ్డు మార్గం దెబ్బతినడం వల్ల రవాణా సౌకర్యాలు నిలిచిపోయాయి. తక్షణమే అధికారులు స్పందించి మరమ్మతు పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై అధికారులు దృష్టి సారించి, త్వరగా రోడ్డు మరమ్మతులు చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరుతూన్నారు. ఈ సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, కడశిల్ప గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనీ ఈ గ్రామస్తులు కోరారు.

## రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్



**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 18. పెన్ పవర్.** మండలం,లో పి.ఆమిటి బీటీ రహదారి పునర్నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ %ఁ% కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి సోమవారం నాడు శంకుస్థాపన ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్, మీడియాతో మాట్లాడుతూ. గుమ్మలక్ష్మీపురం - పార్వతీపురం ప్రధాన రహదారి నుండి పి.ఆమిటి గ్రామం వరకు 1.20 కోట్ల రూపాయలతో 2.5 కిలోమీటర్లు వరకు బీటీ రోడ్డు పునర్నిర్మాణం జరుగుతుందని.కూటమి ప్రభుత్వంలో రహదారులకు అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలో అభివృద్ధే ధ్యేయంగా పరిపాలన కొనసాగుతుందని ఆమె అన్నారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్పర్సన్ కడ్రక కళావతి,ట్రైకర్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ పువ్వల లావణ్య,జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు,ఏఎంసి వైస్ చైర్మన్ గౌరీ శంకర్రావు, ఎస్టి మోర్చా బిజెపి జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం,అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ,బిజెపి మండల కన్వీనర్ కడ్రక అప్పలస్వామి, జియ్యమ్మవలస మండల కన్వీనర్ జోగి భుజంగరావు, స్థానిక సర్పంచ్ దమయంతి, ఎంపీడీవో,త్రివిక్రమరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు ఏకలవ్య పాఠశాలను నూతన భవనంలోకి తరలింపు





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 18.** మండలంలో గల జోలపుట్టు పంచాయతీ లబ్బూరులో ముంచంగిపుట్టు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను నూతన భవనంలోకి తరలించారు. పాడేరు ఐటిడిఏ ఉన్నత అధికారుల ఆదేశాలతో ముంచంగిపుట్టు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ఆదివారం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి తరలించారు. సుమారు 12 కోట్ల నిధులతో నిర్మాణమైన భవనంలో పాఠశాల పిల్లలకు తరలించడంతో ఎస్ఎంసి కమిటీ, పిల్లల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. గతంలో పెదబయలు వైటిసిలో పాఠశాల కొనసాగుతున్న తరుణంలో అక్కడ వసతి సమస్యల వల్ల విద్యార్థిని విద్యార్థులు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా నూతన భవనంలోకి తరలించారు. వర్షాకాలం కావటంతో విద్యార్థులకు ప్రత్యేక భద్రత, వసతులు కల్పించాలని పాఠశాల సిబ్బందిని ఎస్ఎంసి కమిటీ విజ్ఞప్తి చేశారు. నిర్మాణ దశలో ఆగిపోయిన పనులు త్వరతిగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను పాఠశాల పేరెంట్స్ కమిటీ విజ్ఞప్తి చేయగా త్వరలోనే అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఏదేమైనప్పటికీ నూతన భవనంలోకి విద్యార్థులను తరలించడంతో పిల్లలు వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.



## జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు






### ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉద్యోగావకాశాల కల్పన దిశగా కీలక అడుగు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, ఆగస్టు 18 :** విశాఖ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల నర్సింగ్ రంగంలో విదేశీ ఉద్యోగావకాశాలను వినియో గించుకునే అవకాశాన్ని కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సంయుక్తంగా చేపట్టిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి సోమవారం ప్రారంభించారు. చినగదిలి మండలంలోని పరదేశిపాలెంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్ర మంలో మొదటి దశగా 75 మందికి అవకాశం కల్పించగా, ప్రాథమికంగా 29 మంది విద్యా ర్థులు శిక్షణ కోసం ఎంపికయ్యారు. వీరంతా పరదేశిపాలెం సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో 8 నెలలపాటు ఉచిత రెసిడెన్షి యల్ శిక్షణ పొందనున్నారు. శిక్షణ అనంతరం స్కిల్ డెవలప్మెంట్ సంస్థ నిర్వహించే అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు జర్మనీలో రూ.2.5 లక్షల వరకు వేతనంతో కూడిన నర్సింగ్ ఉద్యోగాలు లభించను న్నాయి. శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవ సంద ర్భంగా మంత్రి ముందుగా వసతి గృహం ఎదుట ఉన్న డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి చర్చ నిర్వహించి వారి అభిప్రా యాలు తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో సామాజిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం. నాయక్, డైరెక్టర్ లావణ్య వేణి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేం ధిర ప్రసాద్, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఈడి అగస్టిన్, ఎండీ గణేష్, సోషల్ వెల్ఫేర్ డిడి రామారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి సత్యపద్మ, ఎస్టీ వెల్ఫేర్ అధికారి సురేష్ కుమార్, డీఎం %ఁ% హెచ్వో జగదీశ్వరరావు, తదితర అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



### తాండ్రంగి సన్యాసిరావు కుటుంబాన్ని ఆదుకుంటాము

### ఎమ్మెల్యే వెలగపూడి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 18:** గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో కాలిన గాయాలతో చికిత్స పొందుతున్న మూడవ వ్యక్తి తాండ్రంగి సన్యాసిరావు.48 ఆదివారం రాత్రి మృతి చెందారు.ఆరిలోవ కాలనీ రాజీవ్ నగర్ లొ నివాసం ఉంటున్నా అతనికి భార్య ఇద్దరు కుమార్తెలు.ఒక కుమార్తెకు వివాహమైంది. కుటుంబానికి ఆయనే ఆధారం.పోస్టుమార్టం అనంతరం అతని మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.గత 11 రోజులుగా నగరంలో గల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతనిని ఎమ్మెల్యే పరామర్శించి హాస్పటల్ కు అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని కుటుంబ సభ్యులకు ఆయన తెలియజేశారు.చికిత్స పొందుతున్న సమయంలో ఎమ్మెల్యే అతనిని పరామర్శించారు. ఇంతలోనే అతని మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సన్యాసిరావు కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సన్యాసిరావు మృతి చెందడంతో రాజీవ్ నగర్లో విషాదఛాయలు అలముకున్నాయి.కుటుంబ సభ్యులకు కాలనీవాసులు తెలుగుదేశం నాయకులు అండగా నిలిచారు.చికిత్స పొందుతూ మృతి చెందిన సన్యాసిరావు మృతదేహం తరలింపు విషయంలో అధికారులతో మాట్లాడన ఎమ్మెల్యే.మృతదేహాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందజేయాలని హాస్పటల్ సిబ్బందికి పోలీసులు అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడారు.అన్ని విధాల కుటుంబాన్ని ఆదుకుంటామని ఆయన తెలిపారు.

## గీత కులంలోని ఉపకులాలకు పది మద్యం బార్ల కేటాయింపు

**దరఖాస్తుదారుల సమక్షంలో లాటరీ తీసిన జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్**





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 18 :** గెజిట్ బార్ పాలసీకి అనుగుణంగా జీవీఎంసీ పరిధిలో గీత కులంలోని ఉపకులాలకు పది మద్యం బార్ల కేటాయింపు ప్రక్రియ సోమవారం జరిగింది. ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారు లు, దరఖాస్తుదారుల సమక్షంలో కలెక్టరేట్ వీసీ హాలులో జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ లాటరీ తీశారు. ఈ లాటరీ ప్రక్రియలో శెట్టిబలిజ కు ఆరు, యాత ఉప కులానికి చెందిన వారికి నాలుగు బార్లు దక్కాయి. జీవీఎంసీ పరిధిలో జనరల్ కేటగిరీ అభ్యర్థులకు 121, గీత కళలకు 10 బార్లు రిజర్వు కాగా సోమవారం గీత కులాల్లోని ఉప కులాలకు సంబంధించిన లాటరీ ప్రక్రియ ముగిసింది. జనరల్ అభ్యర్థులకు ఆగస్టు నెల 28న బార్ల కేటాయింపు ప్రక్రియ పారదర్శక విధానంలో జరుగుతుందని, ఈ మేరకు ఆగస్టు 18న గెజిట్ విడుదల చేసినట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ రామచంద్ర మూర్తి తెలిపారు. కలెక్టరేట్ వీసీ హాలులో జరిగిన లాటరీ ప్రక్రియలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ రామచంద్ర మూర్తి, సూపరింటెండెంట్ ఆర్. ప్రసాద్, సిఐలు, ఎస్సైలు ఇతర అధికారులు, సంబంధిత దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని





- సమస్యలను వివరించి, చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, ఆగస్టు 18 :**విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ఆగష్టు 18, సోమవారం నాడు నిర్వహించారు.జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పం దించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్టప రిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదా రులకు న్యాయం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ 27 ఫిర్యాదులను స్వీకరించారు.ఆయా ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 7, కుటుంబ కలహాలకు సంబంధించినవి 5, మోసాలకు పాల్పడినట్లు 4, ఇతర అంశాలకు సంబంధించి నవి 11 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబం ధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలిం చాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించా రు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, 7 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీసు కార్యాలయా నికి పంపాలని సంబంధిత పోలీసు అధికారు లను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్పీ సిఐ ఎ.వి.లీలారావు, డిసిఆర్బి సిఐ బి.సుధాకర్, ఎస్ఐ రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కైలాసగిరిపై త్రిశూలం ప్రాజెక్టుకు శంకుస్థాపన







**పర్యాటకంగా కైలాసగిరి మరింత అభివృద్ధి**

**సందర్శకులను అలరించేలా బీచ్ రోడ్ లో హేలీ మ్యూజియం**

**పాల్గొన్న ఇంచార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి,హోం శాఖ మంత్రి అనిత. వివిఎమ్ఆర్డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్**

**పాల్గొన్న%ఎ%ఎమ్మెల్యే లు వంశీ కృష్ణ శ్రీనివాస్ రావు,విష్ణు కుమార్ రాజు.కమిషనర్ కె ఎస్ విశ్వనాథన్**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 18:**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఆదేశాల మేరకు విశాఖ ను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు ఆకర్షణీయమైన ప్రాజెక్టులు అందుబాటులోకి తీసుకువస్తున్నామని, ఇందులో భాగంగా పర్యాటక ప్రాంతం కైలాసగిరిని మరింత అభివృద్ధి చేస్తున్నామని జిల్లా ఇంచార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి,హోం శాఖ మంత్రి అనిత.వి ఎంఆర్ డి ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ కమిషనర్ కె ఎస్ విశ్వనాథన్.అన్నారు. సోమవారం సాయంత్రం కైలాసగిరి పై నూతనంగా చేపట్టబోతున్న త్రిశూలం ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. పైలాన్ ను ప్రారంభించి, త్రిశూలం నమూనా ను ప్రదర్శించారు. అనంతర చైర్మన్ మాట్లాడుతూ విశాఖ కు వచ్చేసందర్శకులను ఆకట్టుకునే విధంగా కైలాసగిరిపై రూ 1.55 కోట్లతో సుమారు 55 అడుగులతో డమరుకంతో కూడిన త్రిశూలం ఏర్పాటుచేస్తున్నామని, నగరం నుంచి చూస్తే అందరికీ కనిపించే విధంగా హనుమంతవాక వైపు ఏర్పాటుచేస్తున్నామని వెల్లడించారు.అతి త్వరలోనే దేశంలోని అతి పెద్ద గ్లాస్ బ్రిడ్జి ను కూడా అందుబాటులో కి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు.పర్యాటక పరంగా మరింత అభివృద్ధి చేసి, విశాఖ వచ్చే సందర్శకులకు, పర్యాటకులను ఆకర్షించే విధంగా పలు ప్రాజెక్టులు అందుబాటులో కి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం బీచ్ రోడ్ లో సుమారు రూ 3.50 కోట్ల రూపాయల నిధులతో నెలకొల్పిన %ఖు3ు% హెలికాప్టర్ మ్యూజియం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వంశీ కృష్ణ శ్రీనివాస్,విష్ణు కుమార్ రాజు.నగర మేయర్ పీలా శ్రీనివాసరావు,జిల్లా కలెక్టర్ హరేందర ప్రసాద్, కార్యదర్శి మురళీ కృష్ణ , ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్ పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదన రావు, కార్యనిర్వహక ఇంజినీర్లు,దుర్గా ప్రసాద్ , సుధీర్ వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# జోడిగుమ్మలో విరిగిపడ్డ కొండచరియలు తొలగింపు





- వైస్ ఎంపిపి ఎస్ భాగ్యవతి చొరవతో రహదారి క్లియరెన్స్.
- పట్టించుకోని సంబంధిత అధికారులు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 18.**మండలంలో గల రంగబయలు పంచాయితీ, కోసంపుట్టు, జోడిగుమ్మ ప్రధాన రహదారిలో ఆదివారం మధ్యాహ్నం భారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడ్డాయి. దీంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎంపిటిసి, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు సిరగం భాగ్యవతి సోమవారం హుటా హుటినా సంఘటన స్థలానికి చేరుకుని కొండ చరియలను జెసిబి సహాయంతో తొలగించే కార్యక్రమం చేపట్టారు. కొండ చరియలు విరిగిపడి రోడ్డుకు అడ్డంగా ఉన్న పెద్ద పెద్ద బండరాలను, మట్టి దిబ్బలను ఆమె దగ్గరుండి తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆ ప్రాంత ప్రజలకు రాకపోకలకు మరో ప్రత్యామ్నాయ రహదారి లేవని, ఇదే ప్రధాన రహదారి కావటంతో కొండ చరియలు విరిగిపడడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. గతంలో కూడ ఈ మలుపు వద్దే రోడ్డు పూర్తిగా కొట్టుకొని పోయిన పరిస్థితి ఉండేదని, రోడ్డుకు సరిహద్దు గోడ లేకపోవడంతోనే వర్షాలకు తడిసి కొండచరియలు విరిగి పడుతున్నాయని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా రక్షణ గోడ నిర్మించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమాచారాని సంబంధిత అధికారులకు తెలియజేశామని, అధికారులు పట్టించుకోకపోవడంతో దగ్గరుండి జెసిబి సహాయంతో రాళ్ళను, మట్టిదిబ్బలను తొలగించమని భాగ్యవతి అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర, రోడ్డు సూపర్వైజర్ నీలరావు, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకంగా విశాఖ మరింత అభివృద్ధి

- సందర్శకులను అలరించేలా బీచ్ రోడ్ లో హేలీ మ్యూజియం
- యు హెచ్ 3 హెచ్ హేలీ మ్యూజియం ప్రారంభం
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ఛార్జి మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం,ఆగస్టు 18 :** పర్యాటక రంగంలో విశాఖ జిల్లాను మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ఛార్జి మంత్రి వర్యులు డా. డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం సాయంత్రం కైలాసగిరి పై నూతనంగా చేపట్టబో తున్న త్రిశూలం ప్రాజెక్ట్ కు హోం శాఖ మంత్రి అనిత తో కలసి జిల్లా ఇన్ఛార్జి మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆర్కె బీచ్ రోడ్డులో సబ్మెరిన్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన యు హెచ్ 3 హెచ్ హెలికాప్టర్ మ్యూజియం ను హోం శాఖ మంత్రి అనిత తో కలసి ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి . నారా చంద్రబా బు నాయుడు ఆదేశాల మేరకు విశాఖ ను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు ఆకర్షణీయమైన ప్రాజెక్టులు అందుబాటులోకి తీసుకువస్తున్నామని, అందులో భాగంగా పర్యాటక ప్రాంతం కైలాసగిరిని మరింత అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా ఈస్ట్రన్ నావెల్ కమాండ్ విశాఖ జిల్లాలో ఉండ డం మన అదృష్టమని, అందువల్ల పర్యాటక అభివృద్ధికి ఇక్కడ హెలికాప్టర్ మ్యూజియం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ హెలికా ప్టర్ 2007 నుండి 2024 వరకు దేశానికి సేవ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ప్రజల సందర్శనార్థం మ్యూజియం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పర్యాటక రంగానికి విశాఖ జిల్లాలో ఎనలేని అవకాశాలు ఉన్నాయని, ఐటీ రంగం తో పాటు టూరిజం రంగానికి అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నా రు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణు కుమార్ రాజు, నగర మేయర్ పీలా శ్రీనివాస రావు, వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, జిల్లా కలెక్టర్ హరేందర ప్రసాద్, వి ఎం ఆర్ డి ఎ కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్, ఈస్ట్రన్ నావెల్ కమాండ్ అధికా రులు, వి ఎం ఆర్ డి ఎ కార్యదర్శి మురళీ కృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్య వేక్షక ఇంజనీ ర్లు భవానీ శంకర్, మధుసూదన రావు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# కానిస్టేబుళ్ళుగా ఎంపికైన అభ్యర్థులు ఆగస్టు 20 న హాజరుకావాలి

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, ఆగస్టు 18 :**విజయనగరం పోలీసు పరేడ్ గ్రౌండులో కానిస్టే బుళ్ళ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియకు హాజరై, సివిల్, ఎపిఎస్పీ ఉద్యోగాలకు ఎంపికైన పురు ష, మహిళా అభ్యర్థులు ఆగస్టు 20న జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఉదయం 8గంటలకు హాజరుకావాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ఆగస్టు 18న ఒక ప్రకటనలో కోరారు.

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మాట్లాడుతూ – విజయనగరం పోలీసు పరేడ్ గ్రౌండులో సెలక్షన్స్ ప్రక్రియకు హాజరై, ఎపిఎస్పీ, సివిల్ విభాగాల్లో ఎస్.సి.టి.పి.సి.లుగా తుది రాత పరీక్షలో ఎంపికైన పురుష, మహిళా అభ్యర్థులు జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఆగస్టు 20న ఉదయం 8గంటలకు హాజరుకావాలన్నారు. అభ్యర్థులు సెలక్షన్ ప్రక్రియలో అప్లికేషనుతో జతపర్చిన ధృవ పత్రాల ఒరిజినల్ సర్టిఫికేట్స్ ను, గెజిటెడ్ అధికారితో అటెస్టేషను చేయించిన మూడు సెట్ల జెరాక్స్ కాపీలను, మూడు పాస్పోర్టు సైజ్ కలర్ ఫోటోలను తీసుకొని రావాలన్నారు. జిల్లాలో నిర్వహించిన సెలక్షన్ ప్రక్రియకు హాజరైన అభ్యర్థుల్లో 723మంది అభ్యర్థులు వివిధ జిల్లాల్లో సివిల్, ఎపిఎస్పీ బెటాలియన్స్ ఎస్.సి.టి.పోలీసు కానిస్టేబుళ్ళు గా ఎంపికయ్యారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# మేయటానికి వెళ్లి చెరువులో దిగి రెండు ఆవులు మృతి...



**చోడవరం పెన్ పవర్ ఆగష్టు 18:**మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు చెరువులో దిగి రెండు పశువులు సోమవారం మృతి చెందాయి. వీటి విలువ రెండు లక్షల ఉంటుందని రైతు వాపోయాడు. చోడవరం చందక వీధికి చెందిన పాతరపల్లి అక్కమ్మ అనే రైతు రెండు ఆవులు బొమ్మూరులో మధ్యాహ్నం చెరువులో మునిగి చనిపోయాయనీ చెప్పారు. వీటి పైన తమ జీవనాధారం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం వీరిని ఆడుకోవాలని గ్రామ ప్రజలు మనవి

## పద్మనాభ మండలంలో ముంపు నివారణ చర్యలు

ఎం పి డి ఓ ఎం. విజయకుమార్ ఆకస్మిక పరిశీలన




**పద్మనాభం, పెన్ పవర్, ఆగస్టు 18 :**పద్మనాభ మండలం పాండ్రంగి పంచాయతీ పరిధిలోని సామయవలస గ్రామాన్ని సోమవా రం నాడు ఎం పి డి ఓ ఎం. విజయకుమార్ గారు సందర్శించారు. ఇటీవల తుఫాను కారణంగా ముంపు ముప్పు ఏర్పడిన ప్రాంతాల్లో పరిస్థితిని పరిశీలించిన ఆయన, ముందస్తు చర్యలలో భాగంగా పంటల రక్షణకు అవసరమై న పనులను వేగవంతం చేయాలని అధికారుల కు సూచించారు.ప్రాంతంలో ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవస రాన్ని ఆయన సూచించడంతో పాటు, నష్టం నివారణకు సంబంధిత చర్యలను సమర్థ వంతంగా అమలు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ పరిశీలనలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు.. మరింత చిక్కు.. తాజా డెసిషన్ ..!




**హైదరాబాద్ పెన్ పవర్:** విశాఖ ఉక్కు పరిశ్రమ విషయంలో మరో పెద్ద చిక్కు తెరమీదికి వచ్చింది. ఈ ప్లాంటును ప్రైవేటీకరించ వద్దని.. కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు మూడేళ్లుగా ఉద్యమాలు చేస్తున్నాయి. అయితే.. వీరు ఆశిస్తున్నట్టుగా క్షేత్రస్థాయిలో ఏమీ జరగడం లేదు. పైగా.. ఎప్పటికప్పుడు.. ప్రైవేటీకరణ అంశం తెరమీదకి వస్తూనే ఉంది. దీనిని ప్రైవేటీకరించకుండా.. తాము అడ్డు పడతామని కూటమి నాయకులు, మంత్రి నారాలోకేష్ ప్రకటించారు.కానీ, వారు చెబుతున్న మాటలకు భిన్నంగా క్షేత్రస్థాయిలో పనులు జరుగుతున్నాయి. తాజాగా విశాఖ స్టీల్ ప్లాంటుకు సంబంధించి ఏకంగా 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు.. కేంద్ర ఉక్కు మంత్రి త్వ శాఖ నుంచి ఆదేశాలు వచ్చాయి. దీంతో విశాఖ ఉక్కు అధికారులు వీటికి సంబంధించిన నోటిఫికేషన్ ఇచ్చేశారు. అంటే.. తాంబూలాలిచ్చేశాం.. అన్నట్టుగా వ్యవహరించారు. వీటిలో కీలకమైన గనులు కూడా ఉన్నాయి. వాస్తవానికి గనులు లేకపోతే.. విశాఖ ఉక్కు ముందుకు నడిచే పరిస్థితిలేదు. దీనిపైనే కార్మికులు కొన్ని దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నారు. అలాంటిది ఇప్పుడు 34 విభాగాల్లో కీలకమైన మైనింగ్‌లు ఉండడంతోపాటు.. బ్లాస్ట్ ఫర్నేజ్-1, 2, 3లను కూడా ప్రైవేటీకరించేందుకు నోటిఫికేషన్ ఇచ్చేశారు. ఈ పరిణామాలు.. మరింతగా కూటమి సర్కారుకు ఇబ్బందులు తెస్తున్నారు. కార్మిక సంఘాలు సహా.. ఉద్యోగులు కూడా ఈ వ్యవహారంపై తీవ్రస్థాయిలో మండి పడుతున్నారు. ఇదేం పద్ధతని ప్రశ్నిస్తున్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించేది లేదని అంటూనే.. ఇలా నోటిఫికేషన్లు ఇవ్వడం ఏంటన్నది వారి నిలదీత.ఇదిలావుంటే.. ప్రస్తుతం ఢిల్లీ వెళ్లిన.. మంత్రి నారా లోకేష్.. ఈ వ్యవహారాన్న ప్రస్తావించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఒకవేళ ప్రైవేటీకరించాలని అనుకుంటే.. నేరుగా చెప్పాలని.. కూడా కార్మిక సంఘాలు పట్టుబడుతున్నాయి. ఇది కూటమి నాయకులకు, స్థానిక ఎంపీ భరత్‌కు కూడా ఇబ్బందిగా మారింది. మరోవైపు.. ఈ కేసు హైకోర్టులో విచారణ పరిధిలో ఉంది. ఈ ఏడాది నవంబరులో దీనిపై మరోసారి విచారణ జరగనుంది. ఈ విషయాన్ని కూడా కార్మికులు ప్రస్తావిస్తున్నారు. హైకోర్టులో ఉండగానే ఇలా ప్రైవేటీకరణకు నిర్ణయం తీసుకోవడం ఏంటన్నది వారు చెబుతున్న మాట. ఏదేమైనా.. ఇది ముందు ముంద ఇబ్బందిగానే మారనుందన్న సంకేతాలు వస్తున్నాయి.

# టీడీపీ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ చర్యలు తీసుకోవాల్సిందేనా ?

**హైదరాబాద్ పెన్ పవర్:** టీడీపీ అంటేనే క్రమశిక్షణకు మారు పేరుగా ఉన్న పార్టీ. ఆ పార్టీకి ఒక విధానం ఉంటుంది. కట్టు తప్పిన వారి విషయంలో ఉపేక్షించిన దాఖలాలు అయితే లేవు. గతంలో అయితే ఎవరైనా గీత దాటితే ఎన్టీఆర్ వెంటనే వేటు వేసేవారు చంద్రబాబు జమానాలో అయితే అది కాస్తా మారింది. క్రమశిక్షణా సంఘం ముందు వారిని హాజరు పరచడం, వారి విషయంలో వివరణ తీసుకోవడం వంటివి చేస్తూ తుది హెచ్చరికలు జారీ చేసేవారు. ఇక బాబు హయాంలో టీడీపీ నుంచి సస్పెషన్లు బహు తక్కువ. అలా పరిస్థితి ముదరకుండా ముందే జాగ్రత్త పడేవారు.



**గతం అలా ఇపుడిలా :**
ఇక చంద్రబాబు మాట అంటే టీడీపీలో శిలా శాసనం గా ఉండేది. ఆయన వద్ద ఎవరైనా భయపడాల్సిందే. బాబు ఒకటి రెండు సార్లు చెబుతారు. ముందే సీరియస్ అవరు, కానీ ఆ ఇచ్చిన సమయాన్ని అవకాశాన్ని వాడుకోకపోతే మాత్రం ఎంతటి వారికైనా శిక్ష తప్పదని హెచ్చరికగా ఉండేది. కానీ ఇదంతా గతంగా మారుతోంది. టీడీపీలో బాబు మాటను జవ దాటుతున్న వారు పెరుగుతున్నారు. కట్టు తప్పుతున్నారు. చాలా మంది ఎంతలా చెప్పినా తమకు తోచిన విధంగా చేసుకుని పోతున్నారు. చివరికి ఇవే తలనొప్పులుగా మారుతున్నాయి.

**మంచి పనులు మరుగున :**
ఒక వైపు ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. అలాగే అభివృద్ధి అజెండాను ముందు పెట్టుకుని అడుగులు వేస్తోంది. అయితే ఇవి జనంలో చర్చకు పెట్టడం కనా కొంతమంది ఎమ్మెల్యేల వ్యవహారమే హైలెట్ అవుతోంది వారు చేస్తున్న పనులే జనంలోకి చర్చకు వస్తున్నాయి. ఆ తరహా ఎమ్మెల్యేలు అధికారం ఉంది కదా అని దూకుడుగా ఉంటున్నారు. దాంతో చెడ్డ పేరు పార్టీకి ప్రభుత్వానికి కూడా వస్తోంది అంటున్నారు. సుపరిపాలనలో తొలి అడుగు అని ప్రభుత్వం ఎంతగా ప్రచారం చేసుకున్నా దానిని మించి ఎమంలెయేలు కొందరు చేస్తున్న వ్యవహారాలే చర్చకు వస్తున్నాయంటే ఆలోచించాల్సిందే అని అంటున్నారు. ఆయా ఎమ్మెల్యేలు చేసే పనులే వైరల్ అవుతున్నాయి అని అంటున్నారు.

**వారి విషయం సీరియస్ గానే :**
ఇక టీడీపీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు మూడు ప్రాంతాలకు చెందిన వారి మీద వచ్చిన ఆరోపణలు కానీ విమర్శలు కానీ ఈ సండెని రాజకీయంగా మండించేశాయి. ఎక్కడ చూసినా వీటి మీదనే చర్చ సాగుతూ వస్తోంది. అనంతపురం ఎమ్మెల్యే కానీ అలాగ గుంటూరులో ఉన్న మరో ఎమ్మెల్యే కానీ ఇక ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఇంకో ఎమ్మెల్యే కానీ వీరి విషయంలో అధినాయకత్వం సీరియస్ గా ఉంది అని అంటున్నారు. వీరి మీద వచ్చిన ఆరోపణల పైన హై కమాండ్ గట్టిగానే రియాక్ట్ అవుతోంది. దీంతో వీరి విషయంలో నివేదికలను పార్టీ పెద్దలు కోరుతున్నారని అంటున్నారు.

**యాక్షన్ తప్పదా :**
వివాదాలు లేదా అవినీతి ఆరోపణలు లేదా దాష్టికాలు ఇలా కొందరు ఎమ్మెల్యేలు వార్తలలో ఉంటూ వస్తున్నారు. వారి వల్లనే చెడ్డ పేరు వస్తోంది అని హైకమాండ్ కూడా అర్ధం చేసుకుంది అందుకే ఈసారి సీరియస్ గానే యాక్షన్ ఉంటుందా అన్నది చర్చగా ఉన్నది. కొంతమంది మీద అయినా యాక్షన్ తీసుకుంటే

మిగిలిన వారు దారిలోకి వస్తారు అన్న మాట కూడా ఉంది. టీడీపీకి ఎమ్మెల్యేలు ఏకంగా 135 మంది దాకా ఉన్నారు. ఒకరిద్దరు విషయంలో సీరియస్ గా చర్యలు తీసుకున్నా పోయేది ఏమీ లేదు అన్న మాట కూడా ఉంది.
అందుకే ఒకరిద్దరి విషయంలో సస్పెన్షన్ వేటుకు అయినా సిద్ధపడితే మొత్తం పార్టీ దారికి వస్తుంది అని అంటున్నారు. లేకపోతే మొత్తంగా నష్టపోయే ప్రమాదం ఉంది అని అంటున్నారు. ఇక క్రమశిక్షణ కలిగిన పార్టీ అని టీడీపీ రుజువు చేసుకోవాలీ అంటే గట్టి చర్యలు తీసుకోకతప్పదని సూచనలు అయితే వస్తున్నారు. మరి ఒకరిద్దరి విషయంలో చర్యలు తప్పవా అంటే ఏమో వేచి చూడాల్సిందే అంటున్నారు.

# జీఎస్టీ 2.0: సామాన్య ప్రజలకు డబుల్ ధమాకా!




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రధాని నరేంద్ర మోదీ, దేశ ప్రజలకు ఒక గొప్ప శుభవార్తను అందించారు. ఈ దీపావళికి దేశానికి "డబుల్ ధమాకా" అందిస్తామని ప్రకటించారు. అందులో అత్యంత ముఖ్యమైనది, సామాన్య ప్రజలు, చిన్న వ్యాపారులు, మధ్య తరహా పరిశ్రమలకు భారీగా ఊరటనిచ్చే జీఎస్టీ 2.0 సంస్కరణలు. ఈ సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలకనున్నాయి.

**జీఎస్టీ 2.0లో కీలక మార్పులు**
ప్రస్తుతం, జీఎస్టీలో 0%, 5%, 12%, 18%, 28% అనే ఐదు స్లాబ్‌లు ఉన్నాయి. వీటికి అదనంగా కొన్ని విలాసవంతమైన వస్తువులపై కంపెన్సేషన్ సెస్ కూడా ఉంది. అయితే, కొత్త సంస్కరణల్లో ఈ నిర్మాణంలో గణనీయమైన మార్పులు రాబోతున్నాయి. 12% స్లాబ్‌ను పూర్తిగా రద్దు చేసి, అందులోని వస్తువులను 5% లేదా 18% స్లాబ్‌లలోకి మార్చనున్నారు. ముఖ్యంగా, 12% స్లాబ్‌లోని 99% వస్తువులను 5% స్లాబ్‌లోకి మార్చే అవకాశం ఉంది. అత్యధిక పన్ను రేటు అయిన 28% స్లాబ్‌లోని 90% వస్తువులు 18% స్లాబ్‌లోకి రానున్నాయి. దీని వల్ల అనేక గృహోపకరణాలు, ఇతర వస్తువుల ధరలు గణనీయంగా తగ్గుతాయి. విలాసవంతమైన, హానికరమైన వస్తువులపై ప్రస్తుతం ఉన్న సెస్‌కు బదులుగా 40% ఏకరీతి రేటును విధించాలని ప్రతిపాదించారు. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ (%×ఃజ%) సమస్యలు, రిఫండ్ ప్రక్రియలను మరింత సులభతరం చేయనున్నారు, ఇది చిన్న వ్యాపారులకు గొప్ప ఉపశమనం.

**ఏ వస్తువుల ధరలు తగ్గుతాయి?**
జీఎస్టీ రేట్ల తగ్గింపుతో కొన్ని ముఖ్యమైన వస్తువుల ధరలు తగ్గుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. గృహోపకరణాలు అయిన ఫ్రిజ్, ఎయిర్ కండీషనర్లు, వాషింగ్ మెషీన్‌లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు 28% నుంచి 18% స్లాబ్‌లోకి మారడం వల్ల తగ్గే అవకాశం ఉంది. ఆహార ఉత్పత్తులు అయిన ఫ్రూట్ జ్యూస్‌లు, బటర్, చీజ్, కండెన్స్‌డ్ మిల్క్, డ్రై ఫ్రూట్స్, సాసేజ్‌ల వంటి వాటి ధరలు తగ్గుతాయి. ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులు మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్, గాజ్, బ్యాండేజ్‌లు, డయాగ్నస్టిక్ కిట్‌లు వంటి వైద్య ఉత్పత్తుల ధరలు తగ్గడం వల్ల ప్రజలకు వైద్య ఖర్చులు తగ్గుతాయి. బీమా సేవలు అయిన ఆరోగ్య, జీవన బీమా ప్రీమియంలపై జీఎస్టీ 18% నుంచి 12% లేదా 5%కి తగ్గవచ్చు, ఇది మధ్యతరగతి వారికి పెద్ద ఊరట. ఎఫ్ఎంసీజీ ఉత్పత్తులు అయిన చిన్న ప్యాకెట్లలో లభించే షాంపూలు, సబ్బుల వంటి రోజువారీ అవసరాల ధరలు తగ్గుతాయి.

**ఆర్థిక వ్యవస్థపై ప్రభావం**
ఈ సంస్కరణల వల్ల ఆర్థిక వ్యవస్థపై అనేక సానుకూల ప్రభావాలు ఉండనున్నాయి. సామాన్య ప్రజలకు ఊరట లభిస్తుంది. రోజువారీ వినియోగ వస్తువుల ధరలు తగ్గడం వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరిగి, జీవన నాణ్యత మెరుగుపడుతుంది. ఆర్థిక వృద్ధికి ఊతమిస్తుంది. ధరలు తగ్గడం వల్ల వినియోగం పెరుగుతుంది, ఇది దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడుతుంది. ఎంఎస్‌ఎంఈలకు లాభం చేకూరుతుంది. సరళీకృత పన్ను నిర్మాణం, తగ్గిన రేట్లతో చిన్న, మధ్య తరహా పరిశ్రమల వ్యాపార వ్యయాలు తగ్గుతాయి. దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయి. పన్ను నిర్మాణం సులభం కావడం వల్ల పన్ను వివాదాలు తగ్గి, వ్యాపార వాతావరణం మెరుగుపడుతుంది. దీంతో వ్యాపారులు మరింత సులభంగా తమ కార్యకలాపాలను నిర్వహించగలుగుతారు.
పన్ను రేట్ల తగ్గింపు వల్ల స్వల్ప కాలంలో ప్రభుత్వ ఆదాయంపై కొంత ప్రభావం ఉన్నప్పటికీ, వినియోగం పెరగడం వల్ల దీర్ఘకాలంలో ఈ లోటు భర్తీ అవుతుందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ఈ సంస్కరణలు నిజంగానే దీపావళికి సామాన్య ప్రజలకు ఒక గొప్ప బహుమతిగా మారబోతున్నాయి.

# ఇంటెల్-మైక్రోసాఫ్ట్ లీక్ : కార్పొరేట్ గోప్యత ఒక సవాల్




**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా టెక్ ప్రపంచంలో సంచలనం సృష్టించిన ఇంటెల్-మైక్రోసాఫ్ట్ లీక్ కేసులో భారతీయ మూలాలున్న ఇంజనీర్ వరుణ్ గుప్తా జీవితం అనూహ్యంగా మారిపోయింది. కంపెనీ గోప్యాంశాలను దొంగిలించినందుకు న్యాయస్థానం అతనికి జైలు శిక్ష నుంచి మినహాయింపునిచ్చి భారీ జరిమానా విధించింది. ఇది కేవలం ఒక వ్యక్తి చేసిన పొరపాటు మాత్రమే కాదు, కార్పొరేట్ ప్రపంచానికి ఒక పెద్ద హెచ్చరిక.

**ఏంటి ఆ కేసు?**
వరుణ్ గుప్తా దాదాపు పదేళ్ల పాటు ఇంటెల్‌లో ప్రొడక్ట్ మార్కెటింగ్ ఇంజనీర్గా పనిచేశాడు. 2020లో మైక్రోసాఫ్ట్‌లో చేరడానికి ముందు, ఇంటెల్‌కి చెందిన అనేక కీలకమైన రహస్య డాక్యుమెంట్లు, ధరల వ్యూహాలు, క్లయింట్ ప్రాజెక్టులు, వ్యాపార ప్రణాళికలను కాపీ చేశాడు. ఇవి ప్రత్యర్థి కంపెనీలకు ప్రయోజనం చేకూర్చే అంతటి సున్నితమైన సమాచారం. ఈ చర్యను గుర్తించిన ఇంటెల్, వెంటనే కోర్టులో కేసు వేసింది.

**కోర్టు తీర్పు**
అమెరికా అటార్నీ వాదన ప్రకారం, గుప్తా ఉద్దేశపూర్వకంగా ఈ గోప్యాంశాలను దొంగిలించినందుకు కనీసం ఎనిమిది నెలల జైలు శిక్ష తప్పదని పేర్కొన్నారు. అయితే, గుప్తా తరపు న్యాయవాదులు దానిని "తప్పిద నిర్ణయం"గా వాదించారు. ఈ వాదోపవాదాలు విన్న కోర్టు చివరకు గుప్తాకు జైలు శిక్ష విధించకుండా, సుమారు $34,472 (30 లక్షలు) జరిమానా , రెండేళ్ల పాటు ప్రొబేషన్ శిక్షను విధించింది.

**టెక్ నుండి వైన్‌కు మార్పు**
ఈ కేసు తర్వాత వరుణ్ గుప్తా తన కెరీర్‌ను పూర్తిగా మార్చుకున్నాడు. సెమీకండక్టర్ ప్రపంచాన్ని వదిలి, ఫ్రాన్స్‌కు వెళ్లి వైన్ తయారీ (వైనార్డ్స్) నిర్వహణపై విద్యను అభ్యసించడం ప్రారంభించాడు. ఇప్పుడు అతని లక్ష్యం వైన్ పరిశ్రమలో ఒక టెక్నికల్ డైరెక్టర్‌గా స్థిరపడటం.
ఈ సంఘటన ఒక వ్యక్తి జీవితంలో జరిగిన పెద్ద పాఠం. కార్పొరేట్ గోప్యతను ఉల్లంఘిస్తే ఎలాంటి తీవ్ర పరిణామాలు ఎదురవుతాయో ఈ కేసు స్పష్టం చేసింది. అయితే, ఒక తప్పు తర్వాత జీవితాన్ని కొత్తగా ప్రారంభించవచ్చని, కొత్త దిశగా మలుచుకోవచ్చని వరుణ్ గుప్తా నిరూపించాడు. ఇది కార్పొరేట్ ప్రపంచంలోని ఉద్యోగులకు ఒక గట్టి హెచ్చరిక. అదే సమయంలో, జీవితంలో ఎదురైన అడ్డంకులను అధిగమించి, కొత్త దారిని ఎలా ఎంచుకోవాలో చెప్పే స్ఫూర్తిదాయకమైన కథ కూడా

# మాజీ మంత్రి సబితకు నోటీసులు: హైకోర్టు కీలక ఆదేశం



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేశారు. కర్ణాటకకు చెందిన మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఓబులాపురం మైనింగ్ అక్రమాల కేసులో తెలంగాణకు చెందిన మాజీ మంత్రి, ప్రస్తుత మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈమెతో పాటు.. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ ఐఏఎస్ కృపానందానికి కూడా నోటీసులు జారీ చేసింది. గతంలో నాంపల్లి సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ.. సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.

**ఏం జరిగింది?**
వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో ఓబుళాపురం మైనింగ్ గనుల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. దీనిపై సీబీఐ సుదీర్ఘంగా విచారణ జరిపింది. ఈ మైనింగ్ అనుమతులు ఇవ్వడంలో అప్పటి మంత్రిగా సబిత, ఐఏఎస్ అధికారులు కృపానందం, శ్రీలక్ష్మి సహా పలువురి పాత్ర ఉందని పేర్కొంది. ఈ క్రమంలో వారిపై ఛార్జిషీట్లు కూడా దాఖలయ్యాయి. అయితే.. తమకు ఈ కేసుతో సంబంధం లేదని.. విధానపరమైన నిర్ణయానికి మాత్రమే తాము కట్టుబడి ఉన్నామని వారు వాదనలు వినిపించారు.
ఈ క్రమంలోనే నాంపల్లిలోని సీబీఐ కోర్టులో పిటిషన్లు వేసి.. ఉపశమనం పొందారు. శ్రీలక్ష్మి విషయంలో సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆమెపై తిరిగి కేసును కొనసాగిస్తున్నారు. తాజాగా సబిత, కృపానందంలను కూడా నాంపల్లి కోర్టు నిర్దోషులుగా ప్రకటించడాన్ని సవాలు చేస్తూ.. సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. సీబీఐ పిటిషన్ కు కౌంటర్ దాఖలు చేయాలని.. కృపానందం సహా.. సబితను ఆదేశించింది. అనంతరం విచారణను సెప్టెంబరు కు వాయిదా వేసింది.

### సంజు పనికి రాడు.. 14 ఏళ్ళ కుర్రాడిని ఆసియా కప్‌లో
## ఓపెనింగ్‌కు పంపండి: కృష్ణమాచారి శ్రీకాంత్



**హైదరాబాద్ పెన్ పవర్:** అబుదాబి, దుబాయ్ వేదికలుగా జరగనున్న ఆసియా కప్ 2025లో టీమిండియా ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. భారత జట్టుకు పోటీనిచ్చే జట్లు కనిపించడం లేదు. సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానున్న ఈ టోర్నీ సెప్టెంబర్ 28న జరగబోయే ఫైనల్ తో ముగుస్తుంది. ఈ కాంటినెంటల్ టోర్నీకి మంగళవారం (ఆగస్టు 18) భారత జట్టును ప్రకటించనున్నారు. ఆసియా కప్ లో ఓపెనర్లుగా అభిషేక్ శర్మతో పాటు సంజు శాంసన్ దిగడం దాదాపుగా కన్ఫర్మ్ అయింది. వీరి చోటుపై ఎవరికీ సందేహాలు లేవు.

గత ఏడాది కాలంగా టీ20 ఫార్మాట్ లో అద్భుతంగా రాణించడమే ఇందుకు కారణం. అయితే భారత మాజీ ప్లేయర్ కృష్ణమాచారి శ్రీకాంత్ ఓపెనింగ్ లో కొత్త కాంబోని సూచించాడు. యుఎఇలో జరగనున్న ఆసియా కప్ లో టీమిండియా ఓపెనింగ్ గురించి తన అభిప్రాయాన్ని తెలిపాడు. సంజు సామ్సన్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించకూడదని శ్రీకాంత్ సూచించాడు. శాంసన్ కు బదులుగా సాయి సుదర్శన్, వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైస్వాల్‌లలో ఒకరిని అభిషేక్ శర్మతో ఓపెనింగ్ చేయాలని చెప్పాడు. ఇందుకు గల కారణం కూడా శ్రీకాంత్ వివరించాడు.

“ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్ లో షార్ట్ బాల్‌ను ఎదుర్కోవడానికి సంజు సామ్సన్ ఇబ్బందిపడ్డాడు. నా అభిప్రాయం ప్రకారం, శాంసన్ ఓపెనింగ్ చేయడం సందేహమే. నేను సెలెక్టర్ అయితే, అభిషేక్ శర్మ నా మొదటి ఎంపిక.

అతనితో పాటు నేను వైభవ్ సూర్యవంశీ లేదా సాయి సుదర్శన్‌ను ఎంచుకుంటాను. నా 15 మంది సభ్యుల టీ20 ప్రపంచ కప్ జట్టులో వైభవ్ సూర్యవంశీ కూడా ఉంటే బాగుండు. అతను అద్భుతంగా ఆడుతున్నాడు. సాయి సుదర్శన్ ఆరెంజ్ క్యాప్ హోల్డర్. అతను చాలా బాగా రాణిస్తున్నాడు. యశస్వి జైస్వాల్ కూడా మంచి ఎంపిక”. అని శ్రీకాంత్ తన యూట్యూబ్ ఛానల్ ‘చీకీ చీకా’లో ఖున్నారు.

ఐపీఎల్ 2025 సీజన్ లో వైభవ్ సూర్యవంశీ 14 ఏళ్ళ వయసులోనే 35 బంతుల్లోనే సెంచరీ కొట్టి ప్రపంచ క్రికెట్ ను ఆశ్చర్యపరిచాడు. ఐపీఎల్ తర్వాత ఇంగ్లాండ్ తో జరిగిన యూత్ వన్డే సిరీస్ లోనూ అదరగొట్టాడు. ఇక సాయి సుదర్శన్ ఈ సీజన్ ఐపీఎల్ లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. జైశ్వాల్ ఇప్పటికే భారత క్రికెట్ లో తనదైన ముద్ర వేశాడు. మరోవైపు 2024 టీ20 వరల్డ్ కప్ తర్వాత సంజు శాంసన్, అభిషేక్ శర్మ ఓపెనర్లుగా దుమ్మలేపారు. వీరిద్దరూ 30 ఇన్నింగ్స్‌లలో 157.09 స్ట్రైక్ రేట్‌తో 33.62 సగటుతో 908 పరుగులు చేశాడు. వీటిలో మూడు సెంచరీలు, మూడు అర్ధ సెంచరీలు ఉన్నాయి.

# సఫారీలతో కంగారులు ఢీ.. నేటి నుంచి వన్డే సిరీస్.. స్క్వాడ్, లైవ్ స్ట్రీమింగ్ పూర్తి వివరాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ నెలలో ఇండియా మ్యాచ్ లు లేకపోయినా క్రికెట్ ఫ్యాన్స్ ను అలరించడానికి రెండు అగ్ర జట్లు సిద్ధంగా ఉన్నాయి. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా జట్లు వన్డే సిరీస్ తో ఫ్యాన్స్ కు వినోదాన్ని అందించనున్నాయి. ఇటీవలే టీ20 సిరీస్ ముగించుకున్న రెండు జట్లు మంగళవారం (ఆగస్టు 19) నుంచి వన్డే సిరీస్ కు సిద్ధమవుతున్నాయి. బవుమా, రబడా, హెడ్, హాజిల్‌వుడ్ లాంటి స్టార్ ఆటగాళ్లు ఈ సిరీస్ లో ప్రధాన ఆకర్షణగా మారనున్నారు. మూడు వన్డేల సిరీస్ లో భాగంగా తొలి వన్డే ఆగస్టు 19 న ప్రారంభం కానుంది. మ్యాచ్ లన్నీ ఆస్ట్రేలియాలోని డార్విన్, కైర్న్స్, మెకే వేదికలుగా జరుగుతాయి. రెగ్యులర్ కెప్టెన్ టెంబా బవుమా సౌతాఫ్రికా జట్టును నడిపించనున్నాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ తర్వాత బవుమా తొలిసారి అంతర్జాతీయ మ్యాచ్ ఆడనున్నాడు. మరోవైపు కమ్మిన్స్ దూరం కావడంతో ఆస్ట్రేలియా జట్టుకు మిచెల్ మార్ష్ కెప్టెన్సీ చేయనున్నాడు. టీ20 సిరీస్ లో అద్భుతంగా రాణించిన డెవాల్డ్ బ్రెవిస్, ర్యాన్ రికెల్టన్ పై అందరి చూపు నెలకొంది. ఆస్ట్రేలియా కెప్టెన్ కమ్మిన్స్ తో పాటు స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ దూరం కానున్నాడు. హెడ్, మార్ష్, గ్రీన్, లాబుస్చాగ్నే, ఇంగ్లిస్ రూపంలో ఆస్ట్రేలియా బ్యాటింగ్ లైనప్ బలంగా కనిపిస్తుంది. స్టీవ్ స్మిత్, మ్యాక్స్ వెల్ ఈ ఏడాది వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ఆస్ట్రేలియా ఆడుతున్న తొలి వన్డే సిరీస్ ఇదే.

**లైవ్ స్ట్రీమింగ్ ఎక్కడ చూడాలంటే..?**

ఇండియాలో స్ట్రేలియా, సౌతాఫ్రికా సిరీస్ టీవీల్లో స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారమవుతుంది. ఆన్ లైన్ లో ఈ సిరీస్ ను జియోహాట్‌స్టార్, వెబ్‌సైట్‌లో లైవ్ చూడొచ్చు.

**సౌతాఫ్రికా వన్డే జట్టు:**

టెంబా బావుమా (కెప్టెన్), కార్బిన్ బాష్, మాథ్యూ బ్రీట్జ్కే, డెవాల్డ్ బ్రీవిస్, నాంద్రే బర్గర్, టోనీ డి జోర్జి, ఐడెన్ మార్క్రామ్, సెనురన్ ముత్తుసామి, కేశవ్ మహరాజ్, వియాన్ ముల్డర్, లుంగీ ఎన్గిడి, లువాన్-డ్రే ప్రెటోరియస్, ర్యాన్-డ్రే ప్రెటోరియస్, సెయింట్ రౌస్టన్, ఆర్. ప్రేనెలన్ సుబ్రాయెన్

**ఆస్ట్రేలియా వన్డే జట్టు:**

మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, అలెక్స్ కారీ , బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, కామెరాన్ గ్రీన్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మార్నస్ లాబుస్చాగ్నే, లాన్స్ మోరిస్, మిచెల్ ఓవెన్, మాథ్యూ షార్ట్, ఆడమ్ జంపా

## టీమిండియాలో చోటు ఖాయం.. 92 బంతుల్లోనే సెంచరీ కొట్టిన ముంబై కుర్రాడు

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా యువ క్రికెటర్ సర్ఫరాజ్ ఖాన్ మరోసారి జాతీయ సెలక్టర్లకు సవాలు విసిరాడు. ఇటీవలే ఇంగ్లాండ్ తో ముగిసిన టెస్ట్ సిరీస్ లో సర్ఫరాజ్ కు చోటు దక్కని సంగతి తెలిసిందే. జట్టులో ఉండడానికి అన్ని అర్హతలు ఉన్నప్పటికీ సెలక్టర్లు ఈ ముంబై కుర్రాడిని పట్టించుకోలేదు. ఆ తర్వాత తన ఫిట్ నెస్ పై ఫోకస్ చేసి కేవలం రెండు నెలల్లోనే 17 కిలోల శరీర బరువు తగ్గి స్లిమ్ అండ్ ట్రిమ్ లుక్ తో కనిపించి ఆశ్చర్యానికి గురి చేశాడు. ప్రస్తుతం డొమెస్టిక్ క్రికెట్ లో సెంచరీ కొట్టి సత్తా చాటి భారత టెస్ట్ జట్టులో చోటు సంపాదించే పనిలో ఉన్నాడు.



ప్రతిష్టాత్మకమైన ఆల్ ఇండియా బుచ్చి బాబు టోర్నమెంట్ సోమవారం (ఆగస్టు 18) నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. గోజన్ కాలేజ్ ఎ గ్రౌండ్‌లో ముంబై తరపున ఆడుతున్న సర్ఫరాజ్.. TNCAపై 92 బంతుల్లోనే సెంచరీ చేయడం విశేషం. 98 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న ముంబై జట్టును తన సెంచరీతో ఆదుకున్నాడు. వన్డే రీతిలో చెలరేగుతూ అలవోకగా బౌండరీల వర్షం కురిపించాడు. ఓవరాల్ గా 138 పరుగులు చేసి రిటైర్డ్ హర్ట్ గా పెవిలియన్ కు చేరాడు. సర్ఫరాజ్ ఇన్నింగ్స్ లో 10 ఫోర్లతో పాటు 6 సిక్సర్లు ఉన్నాయి. సర్ఫరాజ్ సెంచరీతో ప్రస్తుతం ముంబై తొలి రోజు 5 వికెట్ల నష్టానికి 365 పరుగులు చేసి పటిష్ట స్థితిలో నిలిచింది. సర్ఫరాజ్ తన చివరి టెస్టును గత ఏడాది డిసెంబర్‌లో ఆస్ట్రేలియా ప్రైమ్ మినిస్టర్ XIతో ఆడాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో జరిగిన ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో సర్ఫరాజ్ ఎంపికైనా ఒక్క మ్యాచ్ లో కూడా ఆడే అవకాశం రాలేదు. దీనికి తోడు గాయం కారణంగా 2024-25 రంజీ ట్రోఫీకి దూరమయ్యాడు. 2024 ఫిబ్రవరి 15 రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా స్టేడియంలో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో సర్ఫరాజ్ తన టెస్ట్ అరంగేట్రం చేశాడు. తొలి మ్యాచ్ లోనే రెండు ఇన్నింగ్స్ ల్లో హాఫ్ సెంచరీలు చేసి సత్తా చాటాడు. ఓవరాల్ గా ఆరు టెస్టుల్లో ఇండియా తరపున 371 పరుగులు చేశాడు.

# కూలీ వర్సెస్ వార్ 2- తొలి వీకెండ్ లో రజనీ కాంత్ దే పైచేయి!

సూపర్‌స్టార్ రజనీకాంత్ ‘కూలీ, జూనియర్ ఎన్టీఆర్- హృతిక్ రోషన్ లీడ్ రోల్స్ లో నటించిన ‘వార్ 2’ ఆగస్టు 14న విడుదలై బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తున్నాయి. రెండు సినిమాలకు మిశ్రమ స్పందన లభించింది. అయినప్పటికీ.. వసూళ్లలో ఫర్వాలేదనిపిస్తున్నాయి. ఇక ఈ సినిమాలు రిలీజై, తొలి వీకెండ్ కూడా కంప్లీట్ చేసుకున్నాయి. ఈ క్రమంలో ఏ సినిమాకు ఎంతెంత వచ్చాయో చూద్దాం!ఇండిపెండెన్స్ డే, లాంగ్ వీకెండ్ ముగిసింది. దీంతో వార్ 2, కూలీ తొలి వారాంతం కలెక్షన్ల లెక్కలు బయటకు వస్తున్నాయి. అయితే ఈ లెక్కల ప్రకారం.. వార్ 2 కంటే కూలీనే ఎక్కువగా వసూల్ చేసింది. బాక్సాఫీస్ రేసులో వార్ 2 పై కూలీ స్పష్టమైన ఆధిక్యం కనబరిచింది. కూలీ నాలుగు రోజుల్లో దేశీయంగా రూ.194.25 కోట్ల కలెక్షన్లు రాబట్టింది. నాలుగో రోజు ఒక్క రోజే కూలీకి రూ.35 కోట్లు వచ్చాయి. అటు వార్ 2 ఇప్పటివరకు తొలి వీకెంట్ క్లోజ్ అయ్యేసరికి రూ.173.60 కోట్లు వసూల్ చేసింది. నాలుగో రోజు ఈ సినిమాకు రూ. 31 కోట్లు వసూల్ అయ్యియి. అంటే ఫస్ట్ వీకెండ్ లో వార్ 2 కంటే కూలీ రూ.20.65 కోట్లు అత్యధికంగా వచ్చాయి.కాగా, తొలి రోజు రజనీకాంత్ కూలీ రూ.65 కోట్లు వసూల్ చేయగా, వార్ 2కు రూ.52.50 కోట్లు వచ్చాయి. అయితే రెండో రోజు కూలీకి వార్ 2 గట్టి పోటీ ఇచ్చింది. కూలీ రెండో రోజు రూ.54.75 కోట్లు కలెక్ట్ చేయగా.. వార్ 2 రూ .57.35 వసూల్ చేసింది. అంటే దాదాపు రూ.3 కోట్లు కూలీ కంటే ఎక్కువగా వార్ 2 వసూల్ సాధించింది.ఇక మూడోరోజు నుంచి కూలీ రేసులో ముందుకు వచ్చింది. మూడో రోజు కూలీ రూ. 39.5 కోట్లు వసూలు చేయగా, వార్ 2 రూ. 33.25 కోట్ల వద్దే ఆగింది. ఇక వీకెండ్ సండే రెండు చిత్రాల వసూళ్లు కాస్త నెమ్మదించాయి. అయినప్పటికీ కూలీ రూ. 35 కోట్లు చేయగా ఎన్టీఆర్ కూలీ రూ. 31 కోట్లు వసూలు చేశాడు.ఇక వరల్డ్ వైడ్ గా కూలీ తమిళ సినిమా రికార్డులను తిరిగి రాస్తూ.. రూ. 320 కోట్లు క్రాస్ చేసింది. అటు వార్ 2 ప్రపంచవ్యాప్తంగా రూ. 215 కోట్లు దాటింది. ఇక ఓవరాల్ గా రజనీ కూలీ ఈ రేసులో ముందుంది. అయితే ఇప్పుడు లాంగ్ వీకెండ్ ముగిసింది. ఇక రెండో వారంలో రెండు సినిమాలకు అసలైన పరీక్ష మొదల కానుంది. చూడాలి ఈ రేసులో రజనీ ముందుంటాడా? లేదా ఎన్టీఆర్ బౌన్స్ బ్యాక్ అవుతాడా? చూడాలి



**డాంగే విడుదల కోసం నికితా కౌంట్‌డౌన్ ఆనందం!**





**ఆశు రెడ్డికి యానిమల్ ఫ్యాషన్ ఫీవర్ కలకలం రేపింది**

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com